# సెల్ టవర్ నిర్మించవద్దని కాలనీ వాసుల ఆందోళన

## సెల్ టవర్ నిర్మాణం రద్దు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపూర చౌరస్తా వద్ద ఓ ఇంటిపై నిర్మాణం జరుగుతున్న సెల్ టవర్ చుట్టూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ఆరోగ్యాన్ని, భద్రతను పక్కన పెట్టి నిర్మాణ పనులు జరుగుతుండటంపై స్థానికులు ఆగ్రహంతో మిన్నంటుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమవడంతో ప్రజలు స్వయంగా రంగంలోకి దిగి ఆందోళన చేపట్టారు. ఆందోళన నేపథ్యం ఇస్లాంపూర చౌరస్తాలో ఏ టు జెడ్ పాత దర్వాజాల దుకాణం సమీపంలో ను ఇంటిపై సెల్ టవర్ నిర్మాణం జరుగుతోంది. టవర్ యజమాని గతంలో ప్రజల అనుమతి లేకుండా పనులు ప్రారంభించడంతో, స్థానికులు ఈ వ్యవహారంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారు ప్రజావాణిలో కలెక్టర్ కార్యాలయానికి, మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఈ వ్యవహారం పెను సమస్యగా మారింది. ఇస్లంపుర ప్రజల ఆరోగ్యంపై ప్రభావం సెల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీ మహిళలు, వృద్ధులు ఈ ప్రభావానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది తెలుసుకున్న ఇస్లాంపూర ప్రజలు, ఈ నిర్మాణం తమ ప్రాణాలకు ప్రమాదకరమని భావిస్తూ, దీనిని ఆపాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు, ఫలితం లేదు స్థానికులు గతంలో ప్రజావాణిలో తమ సమస్యను ప్రస్తావించి, కలెక్టర్‌ను ఆశ్రయించారు. అయితే, టవర్ యజమాని దొంగచాటుగా పనులు కొనసాగించడంతో, స్థానికుల ఆందోళన మరింత పెరిగింది. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, మాకు సమాధానం చెప్పే వారు లేరు. ఈ నిర్లక్ష్యమే మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చింది, అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన తారస్థాయికి గురువారం ఉదయం టవర్ నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభమైనట్లు గుర్తించిన స్థానికులు, తక్షణమే అక్కడికి చేరుకుని ఆ పనులను అడ్డుకున్నారు. “ఈ టవర్ నిర్మాణం కొనసాగితే, ఇది మాకు పెద్ద ముప్పు. మేము అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. అందుకే స్వయంగా వచ్చి ఈ పనులను ఆపాల్సి వచ్చింది. అని స్థానిక ఇస్లాంపుర ప్రజలు అన్నారు. జగిత్యాల పట్టణమునిసిపాలిటీ తక్షణ స్పందనప్రజల ఆందోళనతో వెంటనే స్పందించిన మునిసిపల్ అధికారులు, సెల్ టవర్ నిర్మాణ పనులను గురువారం ఆందోళన చేపట్టడం వల్ల నిలిపివేశారు. “ఇలాంటి నిర్మాణాలు ప్రజల అనుమతి లేకుండా జరగరాదు. టవర్ నిర్మాణంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకుంటాం,“ అని మున్సిపల్ సిబ్బంది అధికారులు హామీ ఇచ్చారు. సెల్ టవర్ యజమాని పై విమర్శలు సెల్ టవర్ యజమాని పై స్థానికులు తీవ్ర విమర్శలు చేశారు. “ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా, అనుమతులు పొందినట్లు నటించి, దొంగచాటుగా పనులు చేయడం చట్టవిరుద్ధం. ఈ వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాలి. అని వారు ఇస్లాంపుర వాసులు డిమాండ్ చేశారు. టవర్ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇస్లాంపూర ప్రజల పోరాటం కేవలం ఒక టవర్ నిర్మాణం పై మాత్రమే కాదు, అది వారి ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన పోరాటం. ప్రజల హక్కులను రక్షించడంలో అధికారులు మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే సత్యం అన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు తగవని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరములు పరిపాలించిన బిఆర్ఎస్ రాష్ట్ర పాలకులు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కమిషన్ల కోసం పని చేసే నాయకుడు కాదని సమస్య ఏదైనా సానుకూలంగా స్పందించి పరిష్కరించే నాయకుడని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కమిషన్లు లేనిదే నామినేటెడ్ పోస్టులు ఇవ్వలేదని కమిషన్ లేనిది కాంట్రాక్టులు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అలాంటి నాయకుడు కాదని ఎమ్మెల్యే పై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా ఏకమై బిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఇక ఎమ్మెల్యే స్థానికతపై విమర్శించిన నాయకులు వారి పార్టీ పెద్దలైన గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాల గత ఎమ్మెల్యే అభ్యర్థుల స్థానికత ఏమిటో తెలియదా అని అన్నారు. ఇక అవినీతి విషయంలో ప్రభుత్వ అధికారుల పోస్టింగ్ లలో మీరు చేసిన అవినీతి సాధారణ పౌరునికి తెలియనిది కాదని హేళన చేశారు. ఇట్టి కార్యక్రమంలో కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ గుడి మల్లిఖార్జున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ నాయకులు గడ్డం చంద్రమోహన్ రెడ్డి, ముమ్మడి స్వామి, జమాల్పూరి రాజేందర్, లెంకల మల్లేశం, తాళ్లపల్లి ఆంజనేయులు, కడారి మల్లేశం, మల్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బర్ల లింగన్న, కంబాల రాజమల్లు, మహంకాళి గంగయ్య పాల్గొన్నారు.

## సమరసత క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సామాజిక సమరసత వేదిక జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గీత గ్రంథాలయంలో శుక్రవారం సమరసత క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ రాణి అహల్యాబాయ్ హోల్కర్ త్రి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సామాజిక సమసరసత వేదిక ఆధ్వర్యంలో సమరసత మూర్తుల చిత్రాలతో కూడిన క్యాలెండర్ ను రూపొందించడం జరిగిందన్నారు. సమాజంలోని అన్ని కులాలు, వర్గాల మధ్య సామరస్యాన్ని సాధించడంలో విశేష కృషిచేసిన వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, సావిత్రిబాయి పూలే, సంత్ రవిదాస్ లాంటి సంఘసంస్కర్తల జీవిత చరిత్రను నేటితరం కు అందించి తద్వారా సమాజంలో సమరసత భావాన్ని పెంపొందించడం కోసం సమరసత వేదిక ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుతోట వెంకటరమణారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న, అధ్యక్షులు చిట్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి భూమారెడ్డి, కన్వీనర్ సంపూర్ణ చారి, సూర్యనారాయణ, పురుషోత్తం మహిపాల్ రెడ్డి, తోగిటి గంగాధర్, శ్రీనివాస్, బెక్కం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రం, ఎస్ ఎస్ సి, ఆర్ ఆర్ బి,బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం అందించే ఉచిత శిక్షణ కొరకు అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల డి బి సి డి ఓ జి. సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లాకు చెందిన యువత నుండి ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్స్ కోరబడుచున్నవి. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభ తేది: 20012025 ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేది: 09.02.2025. రిజిస్ట్రేషన్ ను వెబ్‌సైట్ ద్వారా చేసుకోవాలని కోరారు.

# జగిత్యాల వార్త

## వృద్ధుల నిరాదరణ కేసుల్లో నోటీసులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు గురిచేస్తున్న కొడుకులు,కోడళ్లకు,మనుమలకు జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.గొల్లపల్లి మండల కేంద్రానికి జేరిపోతుల అంజయ్య, పెగడపల్లి మండలం రాముల పల్లి గ్రామానికి చెందిన ఉప్పుల లచ్చయ్య, ఎండపల్లి మండలం ఎండపల్లి గ్రామానికి చెందిన బైకని లచ్చవ్వ, ఎండపల్లి మండలం ముంజం పల్లి గ్రామానికి చెందిన బైరం భూమమ్మ ల కొడుకులను,కోడళ్ళను నేడు 18 జనవరి శనివారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయంలోని ట్రిబ్యునల్ కోర్టులో హాజరు కావాలని ,హాజరు కాకపోతే చట్టపర చర్యలుంటాయని ట్రిబ్యునల్ చైర్మన్ ఆ నోటీసులు జారీ చేసినట్లు హరి ఆశోక్ కుమార్ వృద్ధ తల్లి దండ్రుల సమాచారం కోసం తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి , నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ ఆర్ ఐ జాగృతి నాయకులు మహమ్మద్ సైఫొద్దీన్, జగిత్యాల మాజీ ఏ.యం.సి వైస్ చైర్మన్ ఆసిఫ్, జగిత్యాల మండల భారాస మైనార్టీ అధ్యక్షులు జహంగీర్, భారాస యూత్ నాయకులు సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## మెయింటెనెన్స్ దృష్ట్యా విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల రూరల్ పలు గ్రామాలలో శనివారం రోజున మధ్యాహ్నాం 03.30 గంటల నుండి 05:00 గంటల వరకు 33/11 కేవీ కల్లెడ సబ్ స్టేషన్ నందు 33/11కేవీ లక్ష్మీపూర్ సబ్స్టేషన్లలో మెయింటనెన్స్ దృష్ట్యా కల్లెడ లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరిదులలోని ఎక్స్ప్రెస్ ఫీడర్ లక్ష్మీపూర్ జాబితాపూర్ ధర్మారం తిమ్మాపూర్ కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలోని ఆనంతరాం రోడ్డు అనంతరం కల్లెడ తక్కళ్ళపల్లి సంగంపల్లి సోమనపల్లి, హబ్సిపూర్ గుట్రాజు పల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని ఎఎఈ ఓ పి పొలాస బి సుందర్ తెలిపారు

## రెండు రోజుల్లో అర్హుల ఎంపికకు సర్వే పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితా ఎంపికకు చేపట్టిన సర్వే పనులు రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లిలో జరుగుతున్న రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ సర్వే పెద్దపల్లి పట్టణంలో 2 రనోజులలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వార్డు సమావేశాలు నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర అధికారులకు స్పష్టం చేశారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతును పరిశీలించి, అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టం వెంట తహశీల్దార్ రాజ్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ స్వప్న, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## పోరుమల్ల గ్రామానికి నూతన సబ్ స్టేషన్ మంజూరు

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామానికి రూ. 2 కోట్ల 55 లక్షల 65 వేల రూపాయలతో 33/11 కేవి నూతన సబ్ స్టేషన్ ను మంజూరు చేస్తూ సీఎండీ కే వరుణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పోరుమల్ల ప్రజలు,రైతులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నూతన సబ్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషి తో మంజూరు కావడం జరిగింది.. నూతన సబ్ స్టేషన్ మంజూరు కావడం పట్ల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సబ్ స్టేషన్ మంజూరికి కృషిచేసిన ప్రభుత్వ విప్ కు ప్రజల ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు..

## అధికారులను కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని రాఘవ పేట గ్రామానికి చెందిన సుద్దు అమృత సురేందర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్,తహసీల్దార్ వీర్ సింగ్,ఎంపీడీఒ శశికుమార్ రెడ్డి,ఎస్ ఐ కొన రాజు లను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మనీ కమ్స్ అండ్ గోస్ మొరాలిటీ కమ్స్ అండ్ గ్రోస్ అన్న అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ కామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మంగళపల్లి ప్రతిభ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి అందుకుందని నిర్వాహకులు కళాశాలకు శుక్రవారం రోజున సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ కే. వేంకయ్య, తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు హర్షం వ్యక్తం చేసి,విద్యార్థిని ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు.

## రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు గ్రహీతలను సన్మానించిన రెస్క్యూ జిఎం

రామగిరి ప్రభాతవార్త:

రామగుండం ఏరియాలోని ప్రధాన రెస్క్యూ స్టేషన్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఝార్ఖండ్ రాష్ట్రంలోని ధన్బాద్లో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు తీసుకున్న సందర్భంగా చల్లా రవీందర్ రెడ్డి, బత్తుల రమేష్,మడికంటి శ్రీనివాస్ ,మహమ్మద్ ఖాసిం, కటుకూరి రవీందర్ రెడ్డి లను రెస్క్యూ జనరల్ మేనేజర్ కారెం శ్రీనివాస్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూలో 25 సంవత్సరాలు ఎన్నో కష్టాలను ఓర్చుకొని పూర్తి చేయడం సింగరేణికే గర్వకారణం అన్నారు. ఇకముందు కూడా ఇంత ఆరోగ్యంగా సేవలందించాలని సింగరేణి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, ఈ అవార్డును ధన్బాద్లో కుటుంబ సభ్యులతో కలిసి తీసుకోవడం కూడా ఎంతో సంతోషమని వీరిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవరావు , ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, నరసింహమూర్తి తో పాటు రెస్క్యూ స్టేషన్ సిబ్బంది జక్కుల కిషన్ రావు, వి కళాధర్, మురళీకృష్ణ,అఖీవుద్దీన్, సంజీవ్, శ్రావణ్, ఎస్.కె నవాబ్ మరియు యాక్టివ్ రెస్క్యూ బ్రెన్ పర్సన్స్ పాల్గొన్నారు.




## పసుపు బోర్డు ఏర్పాటుపై వేములకుర్తిలో సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



దాదాపు 40 సంవత్సరాలుగా పసుపు పొసుపు ఏర్పాటు కోసం చేస్తున్న సుదీర్ఘ పోరాటంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో బిజెపి నాయకులు నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి కృషితో పసుపు బోర్డును నిజామాబాద్ లో మకర సంక్రాంతి సందర్భంగా కేంద్రపరిశ్రమల శాఖమంత్రి పియుస్ గోయాల్ ఏర్పాటు జరిగిందని అభినందిస్తు, మండలంలోని వేములకుర్తి గ్రామంలో బిజెపి నాయకులు, రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రధానమంత్రి మోది, కేంద్ర హోంశాఖ మంత్రి అమిషా, మంత్రి కిషన్ రెడ్డి ,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి అరవింద్ ధర్మపురి చిత్రపటాలకు పాలభిషేకం చేసి పసుపు రైతులు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పసుపు భోర్డు ఏర్పాటు చేసిందని, అదే తరహాలో కోరుట్ల నియోజక వర్గం లోని ముత్యం పెట్ లోని నిజం షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తె రైతులకు మరింత మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కోటగిరి ప్రభాకర్, ఎడిపెల్లి భుమన్న, పోతరాజు పెద్దరాజం, దోనికెన రాజేష్, దేవదాస్, మాలేపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, అరె రమేష్, గుజ్జె గంగాధర్, రాపర్తి దేవేందర్, అరె మల్లయ్య, దోనికెన ప్రశాంత్, తరి గంగారాం, మాలేపు భుమయ్య, కట్కం నారయణ, పట్నం నర్సయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలను పరిశీలించిన తహసిల్దార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల పరిధిలో గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేలను ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని ఎర్రపూర్, డబ్బా గ్రామాల్లో జరుగుతున్న సర్వేలను పరిశీలించి పలు సూచనలను చేశారు. వ్యవసాయం చేయని భూములను కూడా పరిశీలించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

## అప్పీలు తిరస్కరించి శిక్ష

కోనరావుపేట, ప్రభాతవార్త.

ప్రభుత్వ కార్యాలయంపై దాడి కేసులో నిందితులకు గతంలో జైలు శిక్ష విధించగా, ఆ తీర్పుపై కోర్టులో అప్పీలు చేసుకోగా జిల్లా న్యాయమూర్తి ఆ అప్పీలును తిరస్కరించి శిక్ష విధించినట్లు కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మార్చి 19, 2017 మధ్యాహ్నం ఒంటి గంట రెండు గంటల మధ్య సమయంలో కొనరావుపేట తహశీల్దార్ ఆఫీస్లో నిమ్మపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్ పూజం విమల, చౌక ధరల దుకాణం డీలర్ మరి చంద్రకళ, మేదరి దేవయ్య, బండ రాజయ్య, బండ సత్తయ్య, పూజం రాజయ్య, గంగాధర్, పూజం లింగయయ్య, రెడ్డి మల్ల లచ్చయ్య, మ్యాదరి మధు, జవ్వాజి గంగాధర్ అనే వ్యక్తులు కార్యాలయంలోకి దౌర్జన్యంగా చొరబడి, సిబ్బందిని బయటకు వెళ్లగొట్టి కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి భయానక వాతావరణం సృష్టించారని, ఈ విషయంలో అప్పటి తహశీల్దార్ నాగరాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీటు దాఖలు చేయగా, అప్పటి సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా కేసులో పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం పూజం విమల, 10 మంది నిందితులపై నేరం రుజువు అయినందున ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష, 3వేల రూపాయల జరిమానా విధించగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ నిందితులు జిల్లా కోర్టులో అప్పీలు చేయగా, జిల్లా న్యాయమూర్తి వారి అప్పీలును తిరస్కరిస్తూ ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## కుటుంబ వివరాలు సక్రమంగా సేకరించాలి

-ఆర్డీవో శ్రీనివాస్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న రేషన్ కార్డుల పంపిణీ కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ..కుటుంబ సభ్యుల, తదితర వివరాలు సర్వే ద్వారా సక్రమంగా సేకరించాలని ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో,వెల్లుల్ల గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న రేషన్ కార్డు సర్వేలో ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ అందిస్తుందని అందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్,ఎంపీడీఒ మహేశ్వర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి దీపిక, కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,నాయకులు పూదరి నర్సాగౌడ్, తుమ్మనపల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో జువ్వాడి ప్రత్యేక పూజలు


మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పురాతన శ్రీ ప్రహ్లాద సహిత లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావుకు వేద ఆశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య, రాజేష్, మోతే గణేష్, నారాయణరెడ్డి, వెంకట్రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ కు మున్నూరు కాపుల సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు.అలాగే మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ లను సైతం సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఎల్లారెడ్డిపేట,జనవరి 17,ప్రభాతవార్త :



ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, గ్రామ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. పోలీసుల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించడం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రారంభించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ని జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని,ఇట్టి క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇచలాన్ మరియు పాస్‌పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన మరియు ప్రవర్తనపై ప్రజలు,బాదితులు సద్వినియోగం చేసుకోని పోలీస్ సేవలపై సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# అర్హుల సర్వేలో పొరపాట్లు జరుగకుండా నిర్వహించాలి

**పలు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సర్వే ఆకస్మిక తనిఖీ**

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు అర్హుల గుర్తింపు కోసం సర్వేను పకడ్బందీగా చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు జంగంరెడ్డి పల్లె, అనంతారంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు స్వయంగా వెళ్లి పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా పథకం పంపిణీ కోసం కొనసాగుతున్న సర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీ చేసేందుకు ఇప్పటికే కార్యాచరణ, ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఆయా పథకాలు సంబంధించి గ్రామాల్లో సర్వేను పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా పకడ్బందీగా చేయాలని అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.పి హెచ్ సి తనిఖీఇల్లంతకుంట మండల కేంద్రంలోని పి హెచ్ సి ని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. నూతన దవాఖాన



నిర్మించే దాకా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్య సేవలను స్థానిక పల్లె దవాఖానలో అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఎంపీడీఓ శశి కళ, తహసిల్దార్ ఫరూఖీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్ళపల్లి,జనవరి 17, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అర్హులైనా ప్రతి ఒక్కరికి సియంఆర్ఎఫ్ అందిచడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో సహాయ పడుతుంది అని అన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ధ్యేయమని పేర్కొన్నారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ,మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారుల దర్ప కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కదరి సునీల్ రెడ్డి,మండల నాయకులు మిరల శ్రీనివాస్ యాదవ్,సీనియర్ నాయకులు,కొండెవెని ప్రశాంత్,కొండేవెని రవి,దూది చెంద్రయ్య,జంగం సత్తయ్య,చెదురుమల్ల మల్లయ్య,కూతురి ఎల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## అంబాలలో 14 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో సుమారు 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కమలాపూర్ పోలీసులు, వరంగల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా పట్టుకున్నారు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు కమలాపూర్ పోలీసులు, వరంగల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా కలిసి అంబాల గ్రామంలోని బోయినీ సాయిలు తండ్రి ఆగయ్య అను అతడు అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని తన ఇంటి ముందు నీటిలో తడిపి ఆరబెట్టి నిల్వ ఉంచిన సుమారు 14 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఈ. వీరభద్ర రావు తెలిపారు.

## డబుల్ రోడ్డు నిర్మించాలని మహా పాదయాత్ర

గంభీరావుపేట, ప్రభాతవార్త:





గంభీరావుపేట మండలం కొత్తపల్లి ఎల్లమ్మ టెంపుల్ నుండి శిలాజి నగర్ వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం మహా పాదయాత్ర నిర్వహించారు. కొత్తపల్లి గ్రామం నుండి మొదలైన పాదయాత్ర మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినపత్రం అందజేశారు. గ్రామానికి వెళ్లే రహదారి అడుగుకో గుంత పడి అధ్వానంగా మారిందని పలువురు గ్రామస్తులు వినతిపత్రంలో తెలిపారు. అద్వానమైన రోడ్డుపై అవస్థలు పడుతున్నామని పలుమార్లు ధర్నాలు రాస్తారోకోలు పాదయాత్రలు నిర్వహించి మాజీ మంత్రి కేటీఆర్ కు పలుమార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్నికల ముందు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 5.4 కోట్లు మంజూరైనట్లు శిలాఫలకం వేసిన నేటి వరకు పనులు జరిగిన దాఖలాలు కనిపించలేదని ఆరోపించారు. దుబ్బాక మండల కేంద్రం నుండి కొత్తపల్లి మీదుగా కామారెడ్డికి ప్రధాన రహదారి అయినా రోడ్డు అధ్వానంగా మారి వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా అధికారులు ప్రాంత నాయకులు తక్షణం స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. మహా పాదయాత్రలో పలువురు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు. మహా పాదయాత్ర లో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ పాల్గొని సంఘీభావం తెలిపారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:



మండలంలోని అనంతారం , దాచారం గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం సందర్శించారు .ఆయా గ్రామాలలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరిణించిన కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వములో ప్రజలు సుఖంగా లేరని పేర్కొన్నారు. ప్రజల బాగోగులు చూడని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ శ్రీ సిద్దం వేణు , పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి మరియు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## సిసి రోడ్డుకు భూమి పూజ

తంగళ్ళపల్లి,జనవరి 17, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి నిధులు మంజూరు కాగా సీసీ రోడ్డు నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ళ నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ లు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు నిర్మాణం చేపట్టడం జరుగుతుం దన్నారు.గ్రామ అభివృద్దికి నిధులు కేటాయించిన నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరల్ల నరసింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,డైరెక్టర్ గంగు కొండయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గంగు మహేష్,నాయకులు నలువాల జలంధర్ రెడ్డి,రాజిరెడ్డి,గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## తడి, పొడి చెత్తను వేరు వేరు గా వేయాలి

**- గ్రామ కార్యదర్శి రాజశ్రీ**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



తడి, పొడి చెత్తను వేరు వేరు గా వేయాలని గ్రామ కార్యదర్శి రాజశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. బోయినిపల్లి మండలం మాన్వాడ గ్రామంలోని చెత్త ట్రాక్టర్ ద్వారా సేకరించిన తడి చెత్త, పొడి చెత్త వేరు చేయగా ప్లాస్టిక్ 18 కిలోలు, కాటన్ 31 కిలోలు, గాజు సీసా 51 కిలో మొత్తం అమ్మగా వచ్చిన రూ. 753 రూపాయలు ఇట్టి రూపాయలు వచ్చినందున గ్రామపంచాయతీకి అకౌంటుకు జమ చేశామని గ్రామ సెక్రెటరీ రాజశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ డీలర్లు మెరుగైన సేవలు అందించాలి




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** వంట గ్యాస్ వాడకందారలకు మరిన్ని సేవలు అందించడంలో ఇండేన్ గ్యాస్ డీలర్ల పాత్ర ప్రముఖంగా వుండాలని ఐఓసియల్ సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ విక్రయ అధికారిణి కె.కీర్తి కోరారు. కరీంనగర్ లోని కెయస్ వేడుకల మందిరంలో శుక్రవారం నిర్వహించిన కరీంనగర్ సేల్స్ ఏరియా1 ఇండేన్ గ్యాస్ డీలర్ల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రానున్న కాలంలో వంటగ్యాస్ వ్యాపారాన్ని ప్రవేట్ సంస్థలు చేపట్టె అవకాశాలు వున్నాయని వారికి దీటుగా కస్టమర్లకు సేవలందిస్తే మనం కస్టమర్లను కాపాడుకునేందుకు అవకాశం వుంటుందని తెలిపారు.ఒక్క ఐఓసియల్ కే కాక అన్ని కంపెనీలకు వర్తిస్తుందని తెలిపారు. గ్యాస్ వాడకందారులకు సిలిండర్లు అందించే సమయంలో ప్రీడెలివరి చెక్ (పిడిసి) డెలివరి సిబ్బంది నిర్వహించాలని ముఖ్యంగా సిలిండర్ సీల్ తొలగించడం వాల్వు వుండే ఓ రింగ్ గమనించడం, సిలిండర్ నాణ్యత,తూకం గమనించాలని కోరారు. ఐఓసియల్ నిర్వహించిన బేసిక్ సేఫ్టీ చెక్ ప్రాథమిక భద్రతా తనికీ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి వారు వాడే గ్యాస్ కనెక్షన్లు పరిశీలించి భద్రతపై అవగాహన కల్పించేందుకు చొరవచూపామని తెలిపారు. గ్యాస్ లీకేజి సమయంలో 1906 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదులు చేయడం,కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబ్ మార్చుడం,కస్టమర్ ఏ కంపనీకి చెందిన సిలిండర్, రెగ్యలేటర్ వాడుతున్నారో అవే కలిగి వుండాలని సూచించారు. మార్చి చివరి నాటికి విధిగా సురక్ష రబ్బరు ట్యూబ్ మార్చుకునే విధంగా కస్టమర్లు సహకరించాలని కోరారు. ఐఓసియల్ కరీంనగర్ విక్రయ విభాగం1 అధికారి మిట్ట మహేశ్ మాట్లాడుతూ యిటీవల జరిగిన గ్యాస్ ప్రమాదాలకు కారణం నాణ్యత ప్రమాణాలను లేని రబ్బరు ట్యూబులు వాడడం,ఐదేళ్ల కాలపరిమితి దాటిన సురక్ష రబ్బరు ట్యూబులు వాడడం వల్లనే అని అందుకే పెట్రోలియం శాఖ గత ఎప్రిల్ నుండి ఉచితంగా ప్రాథమిక భద్రతా తనిఖీ బియస్సీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్యాస్ పైపు నాణ్యత,గతంలో అందచేసిన సురక్ష రబ్బరు ట్యూబ్ కాలపరిమితి పరిశీలిండం,ఇతర భద్రత సూచనలు తెలియచేయడం జరిగిందని తెలిపారు. ఇంకా వేలాది కస్టమర్లు నాణ్యత ప్రమాణం లేని,కాలంచెల్లిన సురక్ష రబ్బరు ట్యూబులు వాడతున్నారని వారు వెంటనే నూతన సురక్ష రబ్బరు ట్యూబ్ పొందాలని దాని కాలపరిమితి ఐదేళ్ల వరకు వుంటుందని తెలిపారు. ప్రభుత్వం ఈ అంశంలో కస్టమర్ల సహకారం కోరుతుందని తెలిపారు.ఈకేవైసి ఇంకా చేయని కస్టమర్లు విధిగా చేసుకోవాలని కోరారు.అదే విధంగా వంటగ్యాస్ ప్రమాదం వల్ల మంటలు చెలరేగినప్పుడు మంటల నివారణకు పోర్టబుల్ ఫైర్ బాల్ అందుబాటులోకి ఐఓసియల్ అందుబాటులోకి తెచ్చిందని దీని ధర అత్యల్పంగా వుంటుందని ప్రతి గ్యాస్ వాడకం దారు ఈ ఫైర్ బాల్ తమ ఇండేన్ డీలర్ల వద్ద కొనగోలు చేయాలని కోరారు. సీనియర్ యల్పీజి డీలర్,అంబుజా గ్యాస్ ఏజన్సీ అధినేత పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ గ్యాస్ ప్రమాదాలు కేవలం అవగాహన లోపం వల్ల జర్గుతున్నాయని, ప్రాథమిక భద్రతా అంశాలపై అవగాహన వుండాలని వాటిలో ముఖ్యంగా కిచన్ ప్లాట్ ఫాం,ప్రభుత్వం ఆమోదించిన గ్యాస్ ఉపకరణాలు వాడడం,సురక్ష రబ్బరు ట్యూబ్ కలిగి వుండడం, కిచెన్ వెంటిలేషన్,ఏదేని గ్యాస్ లీకేజి సమయంలో విద్యుత్ పరికరాలను వాడకపోవడం,విధిగా టోల్ ఫ్రీ నంబర్ 1906 సమాచారం యివ్వడం లాంటి చర్యలు చేపట్టాలని సూచించారు. వంటగ్యాస్ కస్టమర్లకు ప్రమాద బీమా వర్తిస్తుందని కాబట్టి ఆయిల్ కంపనీల నియమాలకు కట్టుబడి వుండాలని కోరారు.ఈ సమావేశంలో సీనియర్ డీలర్లు సుభాష్ రావు,రాధక్రిష్ణ,ప్రవీణ్,శ్రీధర్,గట్టు రాజయ్య,అమరీష్,రాము, హన్మంత్ పటేల్, వెంగళరావు,అజయ్,వెంకటేశ్వర రావు,నరేందర్,శ్రీరాజకుమార్, మోహిత్,మీరాబాయ్,గీత పాల్గొన్నారు..

# అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి



**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ చరిత్రలోనే గత ఐదు సంవత్సరాల మా పాలకవర్గం లో నగర వ్యాప్తంగా 200 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో అభివృద్ధి పనులు చేశామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నాడు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా శుక్రవారం 34 వ డివిజన్ లో మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. గోదాంగడ్డలో స్థానిక కార్పొరేటర్ షఖీరా అంజూమ్ బర్కత్ అలీతో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 74 లక్షల సాధారణ నిధులతో రెండు చోట్ల సీసీ రోడ్లు, ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. డివిజన్ కు ముఖ్య అతిథిగా వచ్చిన మేయర్ కు ఘన స్వాగతం పలికి... కార్పొరేటర్ శాలువాతో సత్కరించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని మేయర్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... 34 డివిజన్ గోదాంగడ్డ లో పూరాతన కాలంలో నిర్మించిన డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుకొని ప్రజలకు అసౌకర్యంగా ఉండటంతో నూతన ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్, సీసీ రోడ్లు నిర్మాణం చేసి రోడ్లను విస్తరించేందుకు పనులు చేపట్టామని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో ఇరుకుగా ఉన్న కాలనీల్లో చాలా ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్, సీసీ రోడ్లు వేసి రోడ్లను విస్తరించడంతో పాటు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీస్కున్నామని తెలిపారు. పైపులైన్ తో డ్రైనేజీ వేయడం ద్వారా కాలనీల్లో ప్రజలకు దోమలు, పందుల బెడద లేకుండ దుర్వాసన రాకుండ పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు చేపట్టామని తెలిపారు. గతంలో సాధారణ నిధులతో అభివృద్ధి పనులు చేయాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. పాలకవర్గం లో చాలా ఉదారంగా ప్రజలకు ఎక్కడ సమస్య ఉన్నా కార్పొరేటర్ మా దృష్టికి తెచ్చిన వెంటనే అక్కడ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.వాటికి అదనంగా నగరపాలక సంస్థ పరిదిలో సీఎం అస్యూరెన్స్ నిధులు, అమృత్ పథకం, స్మార్ట్ సిటీ నిధులు, పట్టణ ప్రగతి నిధులు, 14,15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో కలిపి సుమారు 1400 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేయడం ద్వారా కరీంనగర్ నగరం యొక్క రూపురేఖలు మారాయని తెలిపారు. గతంలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల నుండి గోదాంగడ్డకు రావాలంటే సరైన రోడ్డు లేక అవస్థలు పడేవారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితి నుండి ఇప్పుడు నగరంలో అందమైన రోడ్లు వేశామని తెలిపారు. గోదాంగడ్డ నుండి బైపాస్ వరకు, గోదాంగడ్డ నుండి అంభేడ్కర్ స్టేడియం, అంభేడ్కర్ స్టేడియం నుండి గౌతమి నగర్ బైపాస్, స్టేడియం నుండి గణేష్ నగర్ బైపాస్, శాలీమార్ ఫంక్షన్ హాల్ నుండి సప్తగిరి కాలనీ వరకు, భగత్ సింగ్ చౌరస్తా నుండి మల్టిప్లెక్స్ వరకు, భగత్ సింగ్ చౌరస్తా నుండి రాంచంద్రపూర్ బైపాస్ వరకు, విద్యానగర్ నుండి శాతవాహన యూనివర్సిటీ వరకు, ఇలా ఒక్క రోడ్డును వదల కుండా నగర వ్యాప్తంగా ప్రధాన రహదారులన్నీటిని అందంగా మార్చామని తెలిపారు. ప్రజలు ఎక్కడికి వెళ్లినా ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా రోడ్లను అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇఫ్రా తహరీన్ అథీనా, డీఈ అయూబ్ ఖాన్, ఏఈ గట్టు స్వామీ, డివిజన్ పెద్దలు ఉయ్యాల శ్రీనివాస్, ఖరీం, హామీద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను తనిఖీ చేసిన డీఆర్డీవో



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**
కరీంనగర్ మండలంలో చేపట్టిన ఇందిరమ్మ రైతు భరోసా సర్వేలు డీఆర్డీవో శ్రీధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌పూర్, ముగ్దంపూర్, తదితర గ్రామాల్లో సర్వేలు ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, ఏపీవో శోభారాణి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టేంట్లు, సిబ్బంది, తదితరుల పాల్గొన్నారు.

# విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడి




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
దేశంలో జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించి వ్యతిరేకించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు అధిక నిధులు కేటాయించాలని,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, కరీంనగర్ లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం 2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆధిపత్యంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ విద్య కేంద్రీకరణ, కార్పోరేటీకరణ, వ్యాపారీకరణను, కాషాయికరణను ప్రోత్సహించే నిర్ణయాలు చేస్తున్నదన్నారు. నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం చేస్తున్నాదని విమర్శించాడు. యూనివర్శిటిలను మూడు, నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని దానికి నిదర్శనం మొన్న విడుదల చేసిన ఖియూజీసీఖి ప్రతిపాదనలని అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు ఉసేఎత్తడం లేదన్నారు.విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా 7850 వేల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గురుకుల పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపాడు.యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో యూనివర్సిటీల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. యూనివర్సిటీల పాలకమండలి సభ్యులను ఇంకా నియామకం చేయలేదన్నారు.అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యా శాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. దేశ వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు ఫిబ్రవరి 9, 10 తేదీల్లో హైదరాబాద్ లో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు వేదిక కానున్నాయన్నారు.ఈ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్,జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకుడు సందీప్ రెడ్డి , శ్రీకాంత్, శ్రావణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :**
కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లి సబ్‌స్టేషన్ టౌన్-3 సెక్షన్‌లో 3వ శనివారం నిర్వహణలో భాగంగా శనివారం ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ పరఫరా ఉండదని టౌన్1 ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా వావిలాలపల్లి, ఇంద్రానగర్,రామాలయం, సవరన్ వీధి, డీఐజీ బంగ్లా , జ్యోతినగర్, ఐబి ప్రాంతం, క్రిష్టయన్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరిచాలని కోరారు.

## విపత్తును ఎదుర్కోవడంలో "ఆపద మిత్ర"

# వాలంటీర్లు ముందుండాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వాలంటీర్లుగా ఆపదమిత్ర సేవ అందించేందుకు ముందుకు వచ్చిన వారికి 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్ ఆధ్వ ర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమా దాలు ఎదుర్కొనేం దుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీ త్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమా దం, సిపిఆర్, షాట్ సర్క్యూ ట్, వరదలు, రోడ్డు ప్రమాదా లు సంభవిం చినప్పుడు తీసుకోవాల్సి న చర్యలపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పు డు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముం దుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని అన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువల ను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చుని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రకు కలెక్టర్ హెల్మెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎఫ్.ఓ రాజ్ కుమార్, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు.



# కెసిఆర్ తప్ప రైతుల గురించి ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు

### - గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగిస్తారా లేదా..?

### -మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



**మానకొండూర్, ప్రభాతవార్త :** కెసిఆర్ తప్ప.. రైతుల సంక్షేమం గురించి ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రజలను తప్పు దోవ పట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. అధికారంలో ఉంటే ఏది చేసినా చెల్లుతుందని కాంగ్రెస్ నాయకులు అనుకోవడం వారి అవివేకమన్నారు. అవగాహన, ఆలోచన రాహిత్యం, అహంకారంతో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీలు, 6 గ్యారంటీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తారా లేదా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలకు, 420 హామీలకు ఎంత డబ్బు ఖర్చు అవుతోందో చెప్పగలుగుతరా అని ప్రశ్నించారు.. మూసి సుందరి కారణ కోసం150 వెయిల కోట్లు ఎక్కడి నుండి తీసుకవస్తారని ధ్వజమెత్తారు.. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని దుయ్యబట్టారు..రాజకీయ మార్పులు చూస్తే.. తమకు ఆవేదన కలుగుతుందన్నారు, కేసిఆర్ అభివృద్ధి కోసం అప్పు చేస్తే.. ఇంకిత జ్ఞానం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. అవగాహన లేని, అహంకారం గల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, మాజీ జడ్పీటీసీ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, నాయకులు శతరాజు యాదగిరి, పిట్టల మధు పున్నం మల్లయ్య, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, దండబోయిన శేఖర్, బాలంకి మల్లేశం, తదితరులు, పాల్గొన్నారు.



## "ఆరోగ్య మహిళ"పై

# విస్తృత ప్రచారం చేయాలి


### క్యాంపులు నిర్వహించి 100 శాతం పరీక్షలు పూర్తి చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి నూరు శాతం మంది మహిళలకు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ వార్డుల్లో, గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. క్యాంపు ఏర్పాటు చేయబోయే ముందు రోజు పంచాయతీ సిబ్బంది సహకారంతో టామ్ టామ్ చేయాలని అన్నారు. హెల్త్ క్యాంపుల్లో అన్ని సౌకర్యాలు సమకూర్చుకోవాలని, మహిళా ఆరోగ్య సిబ్బంది ఉండేట్లు చూసుకోవాలన్నారు. బిపి, షుగర్ నియంత్రణకు సంబంధించిన అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిల్లో ఉంటాయన్న విషయం చాలామందికి తెలియక కొనుగోలు చేస్తున్నారనితెలిపారు. ఆరోగ్యం మహిళ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రిలో లభించే మందుగో శీల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాల ని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించా రు. మొదటి కాన్పులో సాధారణ డెలివరీకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డెలివరీ తేదీ సమీపిస్తున్నప్పుడు గర్భిణీకి, ఆమె కుటుంబ సభ్యులకి సాధారణ ప్రసవం పట్ల కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించా రు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సమయంలో పిల్లల డాక్టర్ని కూడా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా వ్యాధులు గుర్తించి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేసిన కేసులపై సమీక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా జరిగిన డెలివరీలు, నమోదైన గర్భిణీల వివరాలను పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యా ధికారి వెంకట రమణ, సూపరిం టెండెంట్ వీరారెడ్డి, అడిషనల్ డిఎం హెచ్వో సుజాత, ప్రోగ్రాం అధికారి సనా పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త





# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపలి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** మహిళలు ఆర్థికంగా స్వావలంబులై, మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బెజ్జంకి మండల కేంద్రంలో కల్లెపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన "ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్" ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మహిళలను కోటీశ్వరులుగా చేయడం" కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వతంత్రంగా ఎదగాలంటే స్వయం ఉపాధి వైపు దృష్టి సారించి, ఇతరులపై ఆధారపడకుండా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను అందిస్తున్నామని గుర్తుచేశారు. క్యాంటీన్లలో తయారు చేసే ఆహార పదార్థాలు, పచ్చళ్లు వంటి ఉత్పత్తులు శుభ్రతతోపాటు నాణ్యతను పాటిస్తే కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించవచ్చుని, తద్వారా వ్యాపార అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, అలాగే పోతారం, చీలాపూర్ పల్లి, చీలాపూర్, గుండారం, బెజ్జంకి గ్రామాల పార్టీ అధ్యక్షులు కె. బాబు, కోటి, పి. ఉమేష్, పి. పోచయ్య, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.



# డీ4 కెనాల్‌కు శాశ్వత మరమ్మతు చేయండి

### మాజీ ఉప సర్పంచ్ పొన్నం..



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** తిమ్మాపూర్ మండలం లో మన్నెంపల్లి గ్రామం మీదుగా వెళుతున్న డీ4 కెనాల్ కు శాశ్వత మరమ్మతులు చేసి, సిమెంట్ లైనింగ్ పూర్తయ్యాకే నీటిని విడుదల చేయాలని గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ ఇరిగేషన్ అధికారులను కోరారు. ఇటీవల కెనాల్ కు గండిపడి ఇళ్లల్లోకి వరద వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, నీటిని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయం గ్రామస్తుల దృష్టికి రావడంతో మాజీ ఉపసర్పంచ్ అనిల్ గౌడ్ దీనిపై స్పందించారు. కాలువకు శాశ్వత మరమ్మతులు పూర్తిచేసిన తరువాతే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వచ్చిన వరదతో ఎస్సీ, బీసీ కాలనీలోని ఇండ్లన్నీ పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. కాలువకు నీటిని విడుదల చేస్తే మరోసారి గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి విడుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# సాగు యోగ్యం కానీ భూములను గుర్తించి గ్రామ సభల్లో ప్రదర్శించాలి

### -- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

వ్యవసాయ సాగుకు యోగ్యం కానీ భూములను సర్వే చేసి వాటిని గుర్తించి గ్రామ సభల్లో ప్రదర్శించాలని జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో జరుగుతున్న సాగుకు యోగ్యమైన పంట భూములు, సాగుకు యోగ్యం కానీ భూముల సర్వేని జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్య లక్ష్మి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఇల్లు, కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే అవుట్, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్ కు ఉపయోగించే భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలు, చెరువుల్లోని భూములను వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాగుకు యోగ్యం కానీ భూములు గుర్తించి గ్రామసభల్లో ప్రదర్శించాలని ఆమె కోరారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి, బిజిగిరి షరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో 4 బృందాలతో సర్వే జరుతున్నదని, ఇట్టి క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సాగు యోగ్యం కానీ భూములను 21 వ తేదీ నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానించడం జరుగ్నుతదని తహాశీల్దార్ రమేష్ బాబు తెలిపారు. శనివారం క్షేత్ర పరిశీలన జమ్మికుంట, వావిలాల, మడిపల్లి, బిజిగిరీషరీఫ్, తనుగుల గ్రామాలలో కొనసాగుత్నుదని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, తహశీల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, ఆర్ఐ గడ్డం శంకర్, ఏఈఓ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల మేనిఫెస్టోకు విరుద్ధంగా ఆర్ఎంపీల పై దాడులు అర్థ రహితం

### -- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని, డిఎంహెచ్వో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తుందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలపై ఎందుకు అధికారులచే, పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. డిఎంహెచ్ఓను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అవగాహన లేకుండా జిల్లా వైద్యాధికారి ప్రవర్తిస్తున్నారని, విధులు నిర్వర్తించాలని లేకుంటే రాజీనామా చేయాలని, లేదా లీవ్ లో వెళ్ళిపోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆర్ఎంపీల విషయం ఉందని దానిని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మర్చిపోవద్దని అన్నారు. బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తే చట్ట ప్రకారంగా వెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, సిరిగిరి చందు, కొండ కనకయ్య, నరాల శేఖర్, నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రేమ్ చారి, సుంకపాక రాజు, సంధ్యారాణి, సందీప్, రాకేష్, సాయి, ఉమర్, రఫీక్, అసద్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, నాయకులు డప్పుల అశోక్, ప్రభాకర్ రావు, మంతెన సంతోష్, ప్యాక్స్ ఛైర్మన్ రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల దండోరా

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఎస్సీ వర్గీకరణ అమలు పరచాలని జమ్మికుంట పట్టణంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల దండోరా కార్యక్రమం నిర్వహించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనలో మద్దతుగా పాల్గొంటామని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలో జరిగిన కార్యక్రమం డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నలిగంటి శరత్ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే ఏ కులానికి అన్యాయం జరగదని జనాభా ప్రాతిపదికన ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు లభించి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ పోరాటం న్యాయమైంది కనుకనే సమాజం మొత్తం మద్దతు ఇచ్చిందని అన్నారు. కానీ మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి నేడు బలంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆ అడ్డంకులను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు లక్ష డప్పులతో మండే మాదిగల గుండె చప్పుళ్ళును వినిపించడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మరొక్కసారి అన్ని సామాజిక వర్గాలలో ఉన్న కళా నేతలంతా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలని కోరారు. ఫిబ్రవరి 7 న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా కళా నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే మొదటి నుండి ఎమ్మార్పీఎస్ కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ఎంతటి బలమైన పాత్రని కళానేతలు పోషించారో అదే విధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విజయానికి చేర్చడానికి కూడా అదే పాత్రను పోషిస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరొక్కసారి గజ్జె కట్టి గళం విప్పి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం నూతన పాటలను రూపొందించి ప్రజల్ని మరింత చైతన్యం చేస్తామని అన్నారు. అందులో భాగంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులంతా పాల్గొంటామని తెలిపారు.



## రైతు భరోసా సర్వే ను పరిశీలించిన తహాశీల్దార్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు, వల్భాపూర్, రెడ్డిపల్లి, కనపర్తి, వల్భాపుర్ గ్రామాల్లో శుక్రవారం జరుగుతున్న రైతు భరోసాను మండల తహాశీల్దార్ నేరుగా రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ నిజామొద్దిన్, ఏఈఓ లు శ్రీకాంత్, శ్రావణ్ లు పాల్గొన్నారు.



హుజూరాబాద వార్త



## రహదారి భద్రత మాసోత్సవ అవగాహన ఫ్లెక్సీ ల ఏర్పాటు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండల గ్రామాలలో ఏర్పాటు సిఐ శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రహదారి



భద్రత మాసోత్సవంలో భాగంగా వాహనదారులకు రహదారి భద్రత గురించి అవగాహన కొరకు వేములవాడ రూరల్ మండలం గ్రామాలలోని ముఖ్య కూడళ్ల హన్మాజీపేట, మర్రిపల్లి, వట్టెంలా వద్ద ఫ్లెక్సీ లు వేములవాడ రూరల్ ఎస్. మారుతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మారుతి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ భద్రంగా ఇల్లు చేరుకోవాలని, ప్రతీ వాహనదారుడు రహదారి భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎంపిడివో శ్రీనివాస్, ప్రజలు, వాహన దారులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని శనిగరం, గూనిపర్తి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, కొన్ని మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ కోరారు.

## జమ్మికుంటలో పత్తి క్వింటాల్ గరిష్ఠ ధర రూ. 7,350

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం విడి పత్తి 158 క్వింటాల్ లు 14 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకు వచ్చారు. గరిష్ఠ ధర రూ. 7,350, మోడల్ ధర రూ. 7,250, కనిష్ట ధర రూ. 6,800 పలికింది. కాటన్ బ్యాగులలో 8 క్వింటాల్ లు ముగ్గురు రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ఠ ధర రూ. 6,700, మోడల్ ధర రూ. 6,400, కనిష్ట ధర రూ. 6,200 పలికిందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆది వారాలు మార్కెట్ కు సాధారణ సెలవులు కాగా తిరిగి ఈ నెల 20 సోమవారం మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని మార్కెట్ కార్యదర్శి తెలిపారు.



# తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరంగా కఠిన చర్యలు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

తమపై ఎలాంటి పోలీసు కేసులు లేవని క్లియరెన్స్ నిమిత్తం కొంత మంది తప్పుడు అఫిడవిట్‌లు సమర్పించడం జరుగుతుందని, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని వారు పాస్ పోర్టు కోసం, ఉద్యోగ నియామకాల కోసం, బయట దేశాలకు వెళ్లడం కోసం, తదితర కంపెనీ, సంస్థలు, పరిశ్రమలలో పని చేయడం కోసం పోలీసు వెరిఫికేషన్ సర్టిఫికేట్ (పివిసి), పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ (పిసిసి) కోసం దరఖాస్తులు చేసుకునే వారు కొంత మంది వారిపై గతంలో కేసులు నమోదు కాబడిన కూడా తమపై ఎలాంటి కేసులు లేవని, పోలీసు కేసుల క్లియరెన్స్ నిమిత్తం తప్పడు అఫిడవిట్‌లు సమర్పించడం జరుగుతుందని, రామగుండం కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది వారి దరఖాస్తు ఆధారంగా విచారణ చేసినప్పుడు కొంత మందిపై కేసులు నమోదు కాబడ్డాయని గుర్తించడం జరిగిందని, గతంలో కూడా తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పుడు తప్పుడు అఫిడవిట్‌లు ఇచ్చి సుమారు 20 మందిని స్పెషల్ బ్రాంచ్ వారు గుర్తించడం జరిగిందని, వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, భవిష్యత్‌లో కూడా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికేట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రతీ ఒక్కరూ తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని రామగుండం సిపి హెచ్చరించారు. అఫిడవిట్ నోటీరి చేసే వాళ్లు కూడా మీ దగ్గరకు అఫిడవిట్ కోసం వచ్చే వాళ్లకు కూడా తప్పుడు సమాచారంతో అఫిడవిట్ సమర్పిస్తే విచారణలో పోలీసు వారు గుర్తించడం ద్వారా కేసులు నమోదు కాబడతాయని తెలియజేయాలని సూచించారు.



పెద్దపల్లి వార్త



## కుంటకు గండి మరమ్మతులు చేపట్టిన అధికారులు

ఓదెల ప్రభాత వార్త:



చెరువులు కుంటలు లలో కెనాల్ వాటర్ తో నిండ్నడ వలన కుంట కింది పొలాలు సదును చేసుకొని రైతులు జీవనోపాధి కోసం నాట్లు వేసేవారు నాట్లు వేసే సమయంలో గొల్ల పోచాలు (రత్నయ్య కుంట) కుంట కట్టకు గండి పడ్డ సంఘటన ఓదెల మండల కేంద్రంలో జరిగింది స్థానిక రైతుల వివరాల ప్రకారం కుంట మత్తడి ద్వారా నీళ్లు పోవటానికి ఆటంకం కలగడంతో గొల్ల పోచాలు కుంట కట్ట తెగిపోయిందని రైతులు ఆందోళన చెందినారు కుంట కట్ట తెగిన వెంటనే తహసిల్దార్ బి యాకయ్యకు ఎస్సారెస్పీ ఏఈ శివరాజుకు సమాచారం ఇవ్వగా వెంటనే అధికారులు స్పందించి గొల్ల పోచాలు కుంట కట్టను జెసిబి సహాయంతో మరమ్మతులు చేసినారు ఇలాంటి కుంట లకు కట్టలు తెగ కుంట శాశ్వత పరిష్కారం చేయాలని రైతులు అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో ఏఈ శివరాజు రైతులు దూలం సదయ్య అల్లం లక్ష్మయ్య దోమ్మటి మల్లయ్య అల్లం గణేష్ ఎస్సారెస్పీ సిబ్బంది రాజేందర్ రవీందర్ లింగస్వామి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఐక్యతతో ఉండి సేవా భావంతో పని చేయాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ, ఆర్డీఓ బి.గంగయ్య**

**- తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవా భావంతో పని చేయాలని, సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని, ఒకరికొకరు పరస్పరం సహకరించుకొని, అవసరాలకు సహాయం చేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ, ఆర్డీఓ బి.గంగయ్య అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డీఓ, టిపియుఎస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపియుఎస్) నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కలిసిన సంఘ సభ్యులు కులదైవం మార్కండేయ ప్రతిమను జ్ఞాపికగా అందించి సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, నమస్కరించి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిలా లప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, సలహాదారులు డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందారపు నరేష్‌లతోపాటు ప్రాథమిక సభ్యులు ఎనగందుల రాజప్రసాద్, చింతకింది రమేష్, స్వరూప రాణి, పల్లెర్ల కుమారస్వామి, ఆడెపు శ్రీనివాస్, ఒడ్నాల రజిత, బొమ్మ మమత తదితరులున్నారు.

## ఆధార్ కార్డు,డేటా ఎంట్రీ, వన నర్సరీని పరిశీలించిన డిఆర్డిఓ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆధార్ కార్డు,డేటా ఎంట్రీని పరిశీలించిన డిఆర్డిఓ కాలిందిని,డాటా ఎంట్రీ గురించి తగు సూచనలు చేశారు. అలాగే జూలపల్లి నర్సరీ ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,ఏపీఓ సదా నందం,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్,కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాము

**పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట**

ప్రభాతవార్త ఎలిగేడు:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు శుక్రవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 30 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 33 లక్షల చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ పదేళ్లు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందడం వల్లే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారన్నారు అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఆర్ గ్యారంటీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ఎవరు అధైర్య పడాలి అన్నారు 10 ఏళ్ళు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ఒక్కరికి కూడా రేషన్ కార్డు జారీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డుల జారీకి ఆదేశాలిస్తూ అర్హులను గుర్తించేందుకు అధికారులు సర్వే చేస్తున్నారని అన్నారు ఎన్నికలకు ముందు నేను ఇచ్చిన మాట ప్రకారం ఎలిగేడు లో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి 15 రోజుల్లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు అవుతుందని తెలిపారు మండలంలో ఉన్న లింకు రోడ్లు డబల్ రోడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని త్వరలో రోడ్లన్నీ నిర్మాణాలు పూర్తి అవుతాయని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని



కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు తహసిల్దార్ బషీరుద్దీన్ ఎం పి ఓ అరిఫ్ హుస్సేన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు పరశురాములు గౌడ్ కొండయ్య తిరుపతి గౌడ్ మాజీ సింగిల్విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి బూర్ల సత్యం అమ్ముల రమేష్ వెంకటేష్ గౌడ్ గోపు లక్ష్మారెడ్డి లాలయ్య సంతోష్ రావులతోపాటు పలువురు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం లాల పల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న కుంభ దిష్టి శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ మూడలమ్మ లకు లగ్న పట్నం అంగరంగ వైభవంగా నిర్వహించి శుక్రవారం నాగవెల్లి పట్నాన్ని ఘనంగా నిర్వహించారు రంగు రంగుల ముగ్గులతో పట్నాన్ని వేసి ఒగ్గు కళాకారుల పూజ మంత్రోచ్ఛరణల మధ్య మహిళలు బోనాలతో స్వామివారికి నైవేద్యం పెట్టి ఘనంగా నాగవెల్లి పట్నాన్ని నిర్వహించారు దేవాలయాన్ని పూలమాలలతో అందంగా అలంకరించి మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్టణాన్ని భక్తుల ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శ్రీ మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్టణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ కొప్పెర రాజేశ్వర్ రెడ్డి వైస్ చైర్మన్ డిలేశ్వర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు కోమటిరెడ్డి బుచ్చ హనుమంత రెడ్డి తీపి రెడ్డి మల్లారెడ్డి తీపి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఏలేటి మల్లారెడ్డి చిగుర్ల రాములు సామ రాజేశ్వర్ రెడ్డి కళ్లెం శ్రీనివాసరెడ్డి రవీందర్ రెడ్డి ఏలేటి వెంకట్ రెడ్డి లతో పాటు గ్రామస్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలుని చెల్లించుకున్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన తీగల చంద్రయ్య సతీమణి తీగల శారద అనారోగ్యంతో ఇటీవలే మరణించగా తోటి ట్రాక్టర్ డ్రైవర్ లు క్వింటాల్ బియ్యం,నిత్యవసర సరుకులు, 2000 రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు సంగెం వేణుగోపాల్, రేగుల రవి,తీగల నరేష్,కట్ల నరేష్, తీగల రమేష్,పిట్టల శ్రావణ్,గుజ్జేటి శేఖర్,తీగల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నేడు జిల్లా కేంద్రంలోని అమర్ నగర్ సిరి పంక్షన్ హాల్‌లో అంగిడి కుమార్ అధ్యక్షతన జరిగే ఆదివాసీ ఎరుకల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా కన్వీనర్ బిజిలి సతీష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. రాజ్యాధికారం, కొలువులు, రిజర్వేషన్‌లో ఎరుకుల వాటా ఎంత అనే అంశంపై ఈ సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఎరుకుల హక్కుల సాధనకై జరిగే ఈ సభను ఎరుకల కులస్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మల్యాల, (ప్రభాతవార్త)



మల్యాల మండలంలో బలవంతపూర్, ముత్యంపేట, మల్యాల లో ఇటీవల వివిధ కారణాల చేత మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశ్వరి శ్రీనివాసరావు సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రాం లింగారెడ్డి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి నాయకులు మేక లక్ష్మణ్, రమేష్ , నక్కఅనిల్ అగ్గంత వంశీ, మిలిటరీ శ్రీను, ప్రతాప్ ,ప్రశాంత్, బాబు, నరసింహారెడ్డి, ఇమామ్, శ్రీకాంత్ పాల్గొన్నారు

## నేడు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, (ప్రభాతవార్త)

విద్యుత్ లైన్ల మరమ్మత్తు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు గాను ఈనెల 18న కొడిమ్యాల ,మల్యాల, పెగడపల్లి మండలాలలోని 33/11 కె.వి ఉప కేంద్రాల పరిధిలోని నందగిరి, పెగడపల్లి, ఎల్లాపూర్, బతికేపల్లి, లింగాపూర్, మల్యాల, తక్కలపల్లి తాటిపల్లి కొండగట్టు, పూడూరు, నమిలకొండ, కొడి మ్యల్ ,తిరుమలపురం, మద్దుట్ల ,రాంపూర్ విద్యుత్ సబ్ స్టేషన్లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని , కాగా సింగల్ ఫేస్ విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదని రైతులు వినియోగదారులు సహకరించాలని మల్యాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మహేందర్ కోరారు,, ఇదిలా ఉండగా, మండలంలోనితాటిపల్లి 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో సబ్ స్టేషన్ మరమ్మతుల పనులు చేపడుతున్నందున మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తాటిపల్లి లంబాడి పల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని వినియోగదారుల సహకరించాలని మల్యాల అసిస్టెంట్ ఇంజనీర్ దయానంద్ కోరారు

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

..ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రమోద్ రెడ్డి పిలుపు



**మునుగోడు జనవరి 17 ప్రభాత వార్త** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు క్లినిక్స్ ఫౌండేషన్ వారు ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మునుగోడు,చండూరు,గట్టుప్పల్ మండల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుండి కంటి వైద్య శిబిరానికి వచ్చే వారి ప్రయాణ సౌకర్యార్థం ఉచిత బస్సు సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మండల నాయకులు చెరుపల్లి వెంకన్న,మాదగోని రాజేష్ గౌడ్,నడిపల్లి యాదగిరి, మునుగోటి సాయి కుమార్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి

చొప్పదండి (ప్రభాతవార్త)

మండలం, పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో అనారోగ్య కారణాలతో ఒక మహిళ మృతి చెందారని ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు పోలీసులు అందించిన వివరాల ప్రకారం భూపాలపట్నం గ్రామానికి చెందిన నాంపల్లి సూరవ్వ (55) అల్సర్,కడుపు నొప్పి, ఇతర అనారోగ్య కారణాలతో ఈనెల 16న ఉదయం:02 గంటల ప్రాంతం లో గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన కుటుంబ సభ్యులు 108లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధ్యానం చికిత్స పొందుతూ మరనించినారు. మృతిరాలి కుమారుడు నాంపల్లి మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,విచారణ చేస్తున్నట్లు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు

## నవోదయ కోచింగ్ తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది

చొప్పదండి (ప్రభాతవార్త)



విద్యార్థులను నవోదయ ప్రవేశ పరీక్ష కోసం కోచింగ్ సెంటర్లకు శిక్షణ కోసం పంపిస్తే వారిలో సృజనాత్మకత పెరుగుతుందని చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ నవోదయ ఐఐటి కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు రత్నసాగర్ సంబోజి శేఖర్ లు అన్నారు ఈ మేరకు ఈనెల 18న నవోదయ ప్రవేశ పరీక్ష ఉండడంతో తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు తాము నాణ్యమైన షార్ట్ మెథడ్ లో విద్యార్థులకు విద్యాబోధన చేశామని తెలిపారు ఈ శిక్షణ వలన విద్యార్థులకు నవోదయ లో ప్రవేశం లభిస్తుందని లభించని విద్యార్థులకు జ్ఞాన సంపాదన కలుగుతుందని అన్నారు విద్యార్థులు సమయపాలన పాటించాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఏ విధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలనే అంశాలపై అవగాహన కల్పించారు వేసవి సెలవులలో కూడా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు ప్రస్తుతం ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ప్రత్యేక శిక్షణ తరగతులు అన్ని తరగతులకు నిర్వహిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని వారి పిల్లల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ సమావేశంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బయోచార్,వర్మి కంపోస్టు , సేంద్రీయ ఎరువులపై అవగాహన

వార్సల్టపల్లి, జనవరి 17 ప్రభాతవార్త



సేంద్రాయ వద్ధతిలో చేసే వ్యవసాయం భూమిని సారవంతం చేయడంతో పాటు మంచిదిగుబడిని కూడా అందిస్తుందని దేశ్ పాండే ఫౌండేషన్ జొన్నల హరిష్ వివరించారు.శుక్రవారం నల్గొండ క్లస్టర్ ఐఎన్టిఎల్ 18 పియు మండలంలోని చౌటబావి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. రైతులందరికీ దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది. క్రాప్ మేనేజ్మెంట్ గురించి, నేలలో కలియదున్నడం వలన ఉపయోగాల గురించి అలాగే బయోచార్ చేయడం వలన వెలువడిన బొగ్గును పెంటతో కలిపి చల్లుకోవడం వలన కలిగే లాభాలు మరియు నేల సాంద్రత గురించి వివరించారు. పత్తి కట్టెను మామూలుగా కాల్చినట్లయితే పర్యావరణం కాలుష్యం అవుతుంది అని వివరించడంతో పాటు రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడినట్లయితే భూసారంలో పెరుగుదలకు, అదేవిధంగా బయోడైవర్సిటీ జీవవైవిద్యాన్ని రక్షించిన వాళ్ళం అవుతామని తెలిపారు. వర్మి కంపోస్ట్ ప్రిపరేషన్ గురించి దానివలన నేల సారవంతంగా తయారవుతుంది అని తెలియజేయడం జరిగింది.బొటానికల్స్ లో భాగంగా , నీమ్ఆయిల్, ఫుడ్ స్ప్రే, అజ్ఞాస్త్రం, పచ్చి రొట్ట ఎరువుల గురించి మరియు వాటి ఉపయోగాల గురించి వివరించారు.మహిళ సమానత్వం స్వేచ్ఛ సాధికారత వంటి విభిన్న అంశాలపై రైతులందరికీ, కో ఫార్మర్స్ కి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డు ఫెసిలిటేటర్ మామిడి.నాగయ్య జాగంటి శ్రీధర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## ..సీఎంఆర్ఎఫ్ తో భరోసా


గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలం మధురనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వివిధ గ్రామాలకు చెందిన 90 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 28,50,306/ ఆర్థిక సహాయం మంజూరు కాగా వారికీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణా కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తాళ్ల శ్రీనివాస్ ,కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ ,మధు, రుద్ర మల్లేశం, మహేష్, శంకర్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్, రెండ్ల రాజిరెడ్డి, శ్రీధర్,ఆనంద్, ప్రభాకర్,,వేముల అంజి,రోహిత్ రెడ్డి,కుమార్, అనిల్ పాల్గొన్నారు.

## ఏళ్ళు గడుస్తున్నా అందని పరిహారం

గంగాధర.. ప్రభాతవార్త



గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామం లో కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే భూ నిర్వాసితులు సంవత్సరాలు గడుస్తున్నామాకు నష్టపరిహారం రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం తొందర గా డబ్బులు చెల్లించాలని కోరారు. నష్టపరిహారం రాక అప్పుల బాధతో భూములు అమ్మలేక కొనలేక ఇబ్బంది పడుతున్నాము. పెళ్లీడుకొచ్చిన పిల్లలకు పెళ్ళిళ్ళు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాము. ఉప్పర మల్యాల రెవెన్యూ లోని రంగారావు పల్లె గ్రామం గర్శకుర్తి రెవెన్యూ లోని తాడిచెర్ల గ్రామానికి సంబంధించిన నిర్వాసితులు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ యం పి టి సి ద్యావ మధుసూదన్ రెడ్డి. పాశం రవి. బచ్చు మల్లారెడ్డి. సంధ్య వేణి ఐలయ్య. కసం మల్లారెడ్డి. పాశం అనిల్.సముద్రాల శ్రీనివాస్. శ్రీనివాస్. నరసయ్య. ద్యావ మహిపాల్ రెడ్డి. ద్యావ నరసింహ రెడ్డి.భూ నిర్వాసితులు ఉన్నారు

## కొండగట్టు లో ఘర్షణకు పాల్పడిన ఇరు వర్గాల పై కేసులు నమోదు

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవస్థానానికి శుక్రవారం దర్శనానికి వచ్చిన భక్తులు దర్శనం అనంతరం గుట్ట కింద భోజనాలు చేస్తూ ఉండగా వక్కనే మరో వర్గం మధ్య ఘర్షణ చెలరేగింది, ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగి ఇరు వర్గాలు మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, వేములవాడ కు చెందిన గౌతమి తో పాటు ఆరుగురు వ్యక్తులు జమ్మికుంటకు చెందిన మధుకర్ తో పాటు ఆరుగురు వ్యక్తులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బీసీలకు పెద్దపీట

– తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి జనవరి 17 ప్రభాతవార్త:



బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కులగణన చేపట్టిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు,చందుర్తి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే, గౌతమ బుద్ధుడు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు, కార్యక్రమానికి ముందు మండల కేంద్రంలోని డా, బిఆర్, అంబేద్కర్,అమరవీరుల స్థూపనికి, చాకలి ఐలమ్మ,రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం గ్రామంలో డప్పు చప్పుళ్ళతో, కోలాటాలో తో ర్యాలీగా బయలుదేరి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎన్నారైలు మోతె రాములు, మోతే బాబు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు, మహనీయుల విగ్రహాలను చూస్తూ మందు తరాల వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు, 1827 లో పుట్టిన జ్యోతి రావు పులే ఆనాడే సమాజంలో జరుగుతున్న కుల వివక్షత పై రాజీలేని పోరాటం చేశారన్నారు, చదువుకున్న ప్రాముఖ్యతను గుర్తించి అనాడు అనగారిన వర్గాల ప్రజలు చదువుకోడానికి ఎంతో కృషి చేశారన్నారు, భార్య సావిత్రి బాపులే కు చదువు చెప్పి మహిళలు కూడా చదువు అవసరమే అని అన్నారన్నారు. ఆ మహనీయుల విగ్రహాలను మన ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం గర్వకారణమన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రి బాపులే వంటి మహనీయులు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు, గౌతమ బుద్ధుడు రాజుగా ఉండి అవన్నీ వదిలేసి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారని, ఆ మహనీయుల చరిత్రను భావితరాల వారికి అందజేయాలన్నారు, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సందర్భంలో సమాజంలోని అసమానతలు రూపుమాపడానికి ముందుకు సాగారన్నారు, అందుకు అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కులగనన బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారని గుర్తు చేశారు, గత ప్రభుత్వం గతంలో ఉన్న 34 బీసీ రిజర్వేషన్లను 23 తీసుకువచ్చిందన్నారు, వారు బీసీలపై ముసలి కన్నీరు కార్చారని, రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచి ఎన్నికల నిర్వహిస్తామన్నారు, మైనార్టీలకు ఐదు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించిందన్నారు, బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా తీసుకురాలేదన్నారు, బిసి బిడ్డగా మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ చేశారని గుర్తు చేశారు, ఆనాడు ప్రతిపక్షంలో పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు, చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వ అనుమతులు తెలియక పోయాయని తాను గెలిచిన సంవత్సరంలోపే అనుమతులు తీసుకు వచ్చానని గుర్తు చేశారు, త్వరలోనే మొదటి దశ పనులు ప్రారంభమవుతాయన్నారు, వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు,. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు, ఇందులో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు, గతంలో మల్యాల గ్రామానికి ముఖ్యమంత్రి వైయస్, రాజశేఖర్ రెడ్డి ని తీసుకువచ్చి 1737 కోట్లతో సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పణ చేశామన్నారు, మధ్యతరగతి భావాజాలాలు ఉన్నవాడు చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు, 10 సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న నూతన కార్డులు,ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుండి మంజూరు చేయబోతున్నామన్నారు, ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు, ఆరోగ్య పరంగా పేదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎల్ఓసిలో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 13కోట్ల వరకు ఇవ్వడం జరిగిందన్నారు, రాష్ట్రంలో సుమారు 860 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేలుకల తిరుపతి,రొండి రాజు,ఎల్లయ్య, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చోప్పరి రామచంద్రం, బీసీ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి, సభ నిర్వాహకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, దారం చంద్రం నాయకులు పిట్టల భూమేష్, కత్తి తిరుపతి గౌడ్, సంపునూరి మల్లేశం గౌడ్, ముస్కు ముకుంద రెడ్డి, పొద్దుపొడుపు లింగారెడ్డి,గొట్టే రుక్మిణి, న్యాత నవీన్,సంత పూరి బాలు తో పాటు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

# చల్మెడ వ్యాఖ్యలను ఖండించిన ఆర్ఎంపి డాక్టర్లు

– ఈ ప్రాంతం పైన అవగాహన లేకుండా అర్థరహితంగా మాట్లాడుతున్న చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



చల్మెడ వ్యాఖ్యలను ఆర్ఎంపి డాక్టర్లు ఖండించి ఈ ప్రాంతం పైన అవగాహన లేకుండా అర్థరహితంగా చల్మెడ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం వేములవాడ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్నటి రోజున ఆర్ఎంపి క్లినికుల పైన రైడింగ్ చేసిన అధికారులు శుక్రవారం చల్మెడ లక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ దీన్ని వక్రీకరిస్తూ ఆర్ఎంపిల పైన కావాలని ఆది శ్రీనివాస్ రైడింగ్ చేపిస్తున్నాడని తప్పుగా మాట్లాడడం జరిగింది. దీన్ని తీవ్రంగా వేములవాడ ఆర్ఎంపిలు అందరం దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. చల్మెడ లక్ష్మి నరసింహారావువి పూర్తిగా అవగాహన లేని అర్థనైతమైన మాటలు అని మేము తెలియజేస్తున్నాము అని వారన్నారు. ఆర్ఎంపి, పిఎంపిలమైన మాకు ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ అన్ని విధాలుగా మాకు సహకరిస్తున్నారని, కావాలని వారి స్వార్థ రాజకీయం కోసం అవగాహన లేకుండా చల్మెడ మాట్లాడారని పూర్తిగా తప్పుపడుతున్నాము అన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఏమి చేయలేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ట్రైనింగ్ ఇప్పించిందని, మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే మాకు చేదోడు వాదోడిగా ఉంటుంది అని తెలియజేస్తున్నాము అని వారన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి రవీందర్, వెంకన్న, సోయినేని కరుణాకర్, వాసాల రాజేందర్, బాలయ్య, నరేందర్, శంకర్, నర్సయ్య, దాసు వెంకన్న, సుధాకర్, అంజయ్య, సుమారు 50 మంది ఆర్ఎంపి, పిఎంపి లు పాల్గొన్నారు.

# ఓసిపి 3లో సెక్యూరిటీ గార్డ్ రూమ్‌ను ప్రారంభించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 ప్రధాన ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన సెక్యూరిటీ గార్డ్ రూమ్‌ను జిఎం బి.వెంకటయ్య శుక్రవారం ప్రారంభించారు. సెక్యూరిటీ సిబ్బందికి అన్ని వసతులతో సెక్యూరిటీ గార్డు రూం నిర్మించడం జరిగిందని జిఎం అన్నారు. విధుల నిర్వహణలో సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించి సంస్థ ఆస్తుల పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ



జిగురు రవీందర్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, ఓసిపి 3 గని మెనేజర్ పాండే, గని రక్షణాధికారి పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ పిపి రాజయ్య, జమేదార్ వెంకటేశ్వర్లు, ఎస్అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులున్నారు.




# రహదారి భద్రత మాసోత్సవ అవగాహన ఫ్లెక్సీల ఏర్పాటు

– సిఐ శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రహదారి భద్రత మాసోత్సవం లో భాగంగా వాహన దారులకు రహదారి భద్రత గురించి అవగాహన కొరకు వేములవాడ రూరల్ మండలం గ్రామాలలోని ముఖ్య కూడళ్ల హన్మాజిపేట, మర్రిపల్లి, వట్టెంల వద్ద ఫ్లెక్సీ లు వేములవాడ రూరల్ ఎస్ మారుతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ మారుతీ మాట్లాడుతూ ప్రతీ వాహన దారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ భద్రంగా ఇల్లు చేసుకోవాలని, ప్రతీ వాహన దారుడు రహదారి భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వేముల వాడ రూరల్ ఎం పి డి వో శ్రీనివాస్ తోపాటు గ్రామప్రజలు, వాహన దారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎడపల్లి విష్ణు నియామకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శిగా చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి విష్ణు నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేదురి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియమాకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమల ప్రవీణ్, సామల్ల రాజు, సామల్ల రజనీకాంత్ , రోమల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపి డాక్టర్లపై దాడులు ఆపాలి

చందుర్తి, జనవరి 17: ప్రభాతవార్త :



ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిత్యం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల పై ప్రభుత్వం, జిల్లా అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ పలు గ్రామాల్లో ఆర్.ఎం.పి డాక్టర్ల క్లినిక్ లపై దాడులు నిర్వహించి సీజ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఆర్ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ వైద్యులకు గుర్తింపు శిక్షణ ఇవ్వకుండానే దాడులు చేయడం మొదలుపెట్టిందని మండిపడ్డారు. గ్రామీణ వైద్యులు.. రోగులకు ప్రాథమికంగా చికిత్స అందించి కాపాడుతారు తప్ప వారికి హాని కలిగించారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్ఎంపీ డాక్టర్లపై దాడులు మానుకోవాలన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ లో మరణించిన అలువాల లక్ష్మి కుటుంబాన్ని శుక్రవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వెంగళ శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, గుడిసె దేవరాజు, ప్రేమ్ చారి తదితరులు ఉన్నారు.

# మాతా శిశు ఆస్పత్రిలో డాక్టర్లను నియమించండి

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు లేక గత రెండు నెలల నుండి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ వెంటనే మహిళ డాక్టర్ నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాత శిశు అసుత్రిని సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు భారం కాకూడదనే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన సేవలు అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించకపోవడం విచారకరమనీ ఆయన అన్నారు. రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమించడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని, మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మాతా శిశుఆసుపత్రిలో వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయని అయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన సేవలుఅందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరిపెల్లి కుమార్ శంకర్ లాల్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అంగారక చతుర్థి

### గణనాథున్ని దర్శించుకున్న భక్తులు

మంథని ప్రభాతవార్త:

గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుందని సంవత్స రంలో ఒకసారి మాత్రమే వచ్చే అంగారక చతుర్థి రోజున పూజిస్తే మరింత పుణ్యం వస్తుందని భక్తులు భావించి శుక్రవారం మంథని పట్టణంలోని గణపత దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. కొత్తగా చతుర్థి ఉపవాస దీక్ష చేసేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఒక ఆనవాయితీ. శుక్రవారం రోజు న అంగారక చతుర్థి రావటంతో అనేకమంది ఉపవాస దీక్ష చేపట్టారు. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాల యంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువు తీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని శుక్రవారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. . ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొం టున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగు తుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 10 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శుక్రవారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, ఎస్వోటుజిఎం గుంజపడుగు రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

రామగిరి ప్రభాతవార్త:




రామగిరి మండలం వేంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి రేకూర్తి హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేదవారికి సహాయం చేయడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు వెళ్తుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుసం శ్రీనివాస్ చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణిలో భూసేకరణ పై యజమాన్యం దృష్టి

### -ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణిలో పలు ఓపెన్ కాస్ట్ ల విస్తీర్ణకు భూసేకరణ చేయడంపై యాజమాన్యం దృష్టిసారించిందని శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ నుండి వచ్చిన ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ తెలిపారు. సెంటినరీ కాలనీ ఆర్జీ 3, గోదావరిఖనిలోని ఆర్జీ1 జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు, డి.లలిత్ కుమార్ లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. భూ సేకరణ పై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ3 డివిజన్ ఓసీపీ1 లో 330 హెక్టార్ల అటవీ శాఖ భూమి, ఓసీపీ2లో 88 ఎకరాల పట్టా భూమి ,జీడికే5 వ ఓపెన్ కాస్ట్ లో 103 ఎకరాల భూమికి అవార్డు పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ఆర్.జీ1 సుందిల్లలో 265 ఎకరాల భూమి మైనింగ్ లీజ్ కింద ఉందని, కొందరు వ్యక్తులు వాటిలో పంటలు పండిస్తున్నారని, దీనిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మణుగూరు వీకే ఓపెన్ కాస్ట్ లో 928 హెక్టార్ల భూమి ఫేజ్1 కింద క్లియరెన్స్ వచ్చిందని, ఫేజ్2 కు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మణుగూరు ఓపెన్ కాస్ట్ కు 58 ఎకరాల అటవీ శాఖ భూమి, 160 హెక్టార్ల పట్టా భూమి, జె.కె ఓపెన్ కాస్ట్ లో 152 నుండి హెక్టార్ల భూమి, గోలేటి ఓపెన్ కాస్ట్ కి 615 హెక్టార్ల భూమి, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కు 200 హెక్టార్ల భూమి, ఆర్.కే ఓసీపీకి ఫేజ్2 లో 365 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం ఉందని తెలిపారు. ఇతర ఓపెన్ కాస్ట్ లకు భూమి అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా సీ అండ్ ఎండీ బలరాం, డైరెక్టర్(పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ కనేవెన.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ సురేష్, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్,జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల ఉన్నారు.




## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల డైరీ ఆవిష్కరించిన ఎస్‌టిఓటి

మంథని ప్రభాతవా ర్త:



రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ను శుక్రవారం మంథనిలో సబ్ ట్రెజరీ అధికారినీ అరుణ రేఖ ఆవిష్కరించారు. మంథని సబ్ ట్రెజరీ అధికారి కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘబాధ్యులు కొమురోజు శ్రీనివాస్,ఖాజా మహ్మద్ , కుక్కడపు రామయ్య , చందుపట్ల సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం3 అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 175 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 26 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, డి.పి.ఎం.గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ పథకాలపై గ్రామ సభలు

### - ముత్తారం ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న 4 ప్రభుత్వ పథకాలకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ముత్తారం ఎంపిడిఓ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22, 23 తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22న దరియాపూర్, లక్కారం, ఓడేడు, సీతంపేట, 23న అడవీ శ్రీరాంపూర్, హరిపురం, ఇప్పల్లపల్లి, కేశనపల్లి, ఖమ్మంపల్లి, మచ్చుపేట, ముత్తారం, మైదంబండ, పారుపల్లి, పోతారం, జిల్లెల్లపల్లి గ్రామాల్లో గ్రామ సభలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సకాలంలో ప్రజలందరూ సభల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్, లక్కారం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ముత్తారం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ శనివారం సందర్భంగా సబ్ స్టేషన్‌లలో మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా నేడు మధ్యాహ్నం 3.30గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరాల నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులకు అంతరాయంకు సహకరించాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ గుల్లకోట గ్రామ కమిటీ ఏర్పాటు

అధ్యక్షులుగా, ఒరుగంటి నాగేష్

ఎండపల్లి, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగా, జగిత్యాల జిల్లా కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం గుల్లకోట గ్రామంలో ఎమ్మార్పీఎస్ , ఎమ్ఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీని వేరు వేరుగా ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమార స్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, గుల్లకోట గ్రామ ఎంఆర్ పిఎస్ అధ్యక్షులుగా ఒరుగంటి నాగేష్, ఉపాధ్యక్షులుగా జంగిలి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా రామగిరి వెంకటేష్, అధికార ప్రతినిధిగా మిట్ట నరేష్, కోశాధికారిగా ఉప్పులేటి సాయికిరణ్, ప్రచార కార్యదర్శిగా దావుల నారాయణ, కార్యదర్శిగా ఉప్పలేటి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శిలుగా జంగిలి లక్ష్మణ్, రామగిరి సురేష్, గౌరవ అధ్యక్షులుగా చుంచు మల్లేశం, సలహాదారులుగా జంగిలి రమేష్, చుంచు శంకర్, ముఖ్య సలహాదారులుగా దావుల దామోదర్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అంతర్జాల ప్రకటనలో పేర్కొన్నారు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీ నియామకం,అధ్యక్షులుగా దావుల జీవన్ నియామకం, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దావుల జీవన్, ఉపాధ్యక్షులుగా రామగిరి శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా రామగిరి నవీన్, స్పోక్ పర్సన్ గా రామగిరి రాజకుమార్, ప్రచార కార్యదర్శిగా ఉప్పులేటి అజయ్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ కమిటీలకు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి పలువురు పార్టీ నాయకులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## శ్రీరాములపల్లిలో సహకార సంఘం ఏర్పాటుకు వినతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ లో భాగంగా గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అమలుపరుస్తూ గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి లో నూతన సహకారం సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సహకార సంఘం అధికారి మనోజ్ కుమార్,జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏ వో కు రైతులు వినతి పత్రం అందించారు. సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉత్తర్వు నం 1895/2019 లో ప్రకటన విడుదల చేశారు. జనవరి 2020లో శ్రీరాములపల్లి లో సహకార సంఘం ఏర్పాటు చేయడానికి ప్రకటన జారీ చేయగా ఏర్పాటు కు ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో శ్రీరాములపల్లి లో సహకార సంఘం ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారులు ఉద్యోగులను సైతం నియమించారని ఆ సమయంలో సహకార సంఘాల ఎన్నికలు సమీపించడంతో పాత సంఘాల పరిధిలోనే ఎన్నికలు నిర్వహించారని.అట్టి ఉత్తర్వులను అనుసరించి చుట్టు ప్రక్కల గ్రామాలకు అందుబాటులో ఉండే శ్రీరాములపల్లిలో సహకార సంఘంగా ఏర్పాటు చేయాలని రైతు వేదిక సైతం అందుబాటులో ఉన్నదని కార్యాలయాలకు కావాల్సిన స్థలము తో పాటు రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు గుర్తించి శ్రీరాములపల్లి లో సహకార సంఘం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు, శ్రీరాముల పల్లె మాజీ సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి , బోయపోతు గంగాధర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్లపల్లి, పెంచాల తిరుపతి మాజీ సర్పంచ్ బీబీరాజ్ పల్లి, నిమ్మల జలుపతి రెడ్డి మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు, రైతులు గడ్డం రాజేందర్ రెడ్డి, సల్లూరి శోభన్ గౌడ్, గుండేటి తిరుపతి రెడ్డి, శ్రీకోటి రఘుపతి, నేరెళ్ల కర్ణాకర్ రెడ్డి, పల్లెర్ల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

-పసుపు బోర్డు ప్రకటించి నందుకు హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని గోడిశేలపేట గ్రామంలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డ్. ప్రకటించిన సందర్భంగా , ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పసుపు రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తు, కృతజ్ఞతలు ,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,ఎండపల్లి మండల భాజాపా అధ్యక్షులు రావు హన్మంత రావు ,జిల్లా నాయకులు, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి ప్రభాతవార్త:



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో గురువారం అర్చకులు గణపతి ఉపనిషత్ లతో అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో అర్చకులు,వేదపండితులు స్వామి వారికి హారతి , మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీరామ లింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్లను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో తెప్పెల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తాను

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-విజేతలకు బహుమతులు అందించిన ప్రభుత్వ విప్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



తెప్పల పోటీలను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసేం దుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ అర్బన్ మం డలం రుద్రవరం గ్రామంలోని మిడ్ మానేరు జలాశయం లో ముదిరాజ్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తేప్పల పోటీల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి బహుమతులను ప్రధానం చేశారు.ఈ పోటీలలో విజేతలుగా మొదటి బహుమతి తునికి రఘు, రెండవ బహుమతి కూన కుమార్, మూడవ బహుమతి పండుగ వంశీ గెలుపొందారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మన ప్రాంతంలో గత మూడు సంవత్సరాలుగా తెప్పల పోటీలు నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని,గతంలో చెప్పినట్లుగా నేడు తేప్పల పోటీలను ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తేప్పల పోటీలను జిల్లాస్థాయిలో నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని,సంక్రాంతి పండుగ సందర్భంగా మన ప్రాంతంలో ఈ తేప్పల పోటీలు ఒక ట్రెండ్ గా గుర్తుండిపోయేలా నిర్వహించుకుందమని ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని ప్రభుత్వం తరఫున కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకానికి చర్యలు తీసుకుంటామని, ముంపు గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులు మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన సాంకేతికతను అందుపూచ్చుకొని చేపల పెంపకం చేపట్టాలని,ముదిరాజులను బిసిడి నుంచి ఏలోకి మార్చడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ముంపు గ్రామాల సమస్యలు తెలిసినవాడిగా ముంపు గ్రామాల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటనని ముంపు గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటుపై ఇటీవల మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేగులపాటి పాపారావు తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభా రాణి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని ఆమెకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన

-మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల తహసిల్దార్ కార్యాలయం నూతన భవనం కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల మండల కార్యాలయ వద్ద ఎస్సారెస్పీ స్థలంలో గతంలో ఉన్న పాత ఎమ్మార్వో ఆఫీసు స్థలాన్ని శుక్రవారం పరిశీలించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు ఓదెల మండల ప్రజల కోసం తహసిల్దార్ కార్యాల్నయ నూతన భవనం మంజూరు చేయడం జరిగిందని ఆ భవన నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని నూతన తహసిల్దార్ భవనం నిర్మాణం పనులు ప్రారంభిస్తామని వారన్నారు అంతకుముందు ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన బీరం లింగయ్య, ఎలగం లింగయ్య, వేముల లక్ష్మి కుటుంబాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించినారు మరణించిన వారి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి వారిని ఓదార్చినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపతి సదానందం, మాజీ సర్పంచ్ జక్కుల వెంకటస్వామి ఎస్ఎంఎస్ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు రాపేల్లి రాజయ్య వంగ రాయమల్లు అల్లం సతీష్ గడిగొప్పల సంతోష్ కొండ్ర లక్ష్మణ్ క్యాతం వెంకన్న బోడకుంట రామచంద్రం గడి గోపుల నరేష్ చెరుకు మహేష్ దోమ్మటి సదానందం ముద్దసాని క్రాంతి రాచర్ల రమేష్ సంతోష్ రాకేష్ కుమార్ సునీల్ శ్రీను మహేందర్ రెడ్డి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు

## ఈ నెల 21న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్‌లోని కెఎల్ టెక్నికల్ సర్వీసెస్ మేడ్చల్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 21న మంగళవారం రోజున రూం నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్ద కల్వల పెద్దపల్లి ఫస్ట్ ఫ్లోర్ అంతస్థులో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. కెఎల్ టెక్నికల్ సర్వీసెస్ మేడ్చల్ సంస్థలో 50 పోస్టులకు 10వ తరగతి ఆపై చదివిన ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 21 ఉదయం 11గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో పెద్దకల్వల పెద్దపల్లి ఫస్ట్ ఫ్లోర్ అంతస్తులో పెద్దపల్లి వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7093172221, 8985336947, 8121262441 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త :



జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణ పై అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మానేరు నది పై మొత్తం 6 ఇసుక రీచ్‌లకు అవకాశం ఉందని అన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ వద్ద 2 రీచ్, ఎల్లారెడ్డిపేట మండలం పదిర వద్ద 1, సిరిసిల్ల మండలం సర్దాపూర్ వద్ద 1, తంగళ్లపల్లి మండలం చింతపల్లి వద్ద 1, మందపల్లి వద్ద ఒకటి ఉన్నాయని తెలిపారు. కాళేశ్వరం ప్యాకేజీ 17 కెనాల్ లైనింగ్ పనులను పరిశీలించి సమర్పించిన నివేదిక వివరాలను పరిశీలించి 35 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక ను సిరిసిల్ల మండలం పెద్దూర్ గ్రామం, తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని చెక్ డాం ముందు ప్రాంతం నుంచి తరలించేందుకు అనుమతి అందించాలని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఎక్కడ ఇసుక కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు పై ఇసుక కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు సంయుక్తంగా పరిశీలించి రెండు మూడు రోజుల్లో నివేదిక అందించాలని, అధికారులు నిబంధనల ప్రకారం నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి, సిరిసిల్ల తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా సింగపూర్ పర్యటన

**- పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు తాను సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సింగపూర్ దేశ పర్యటనలో ఉన్న ఆయన ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20 కి పైగా విభిన్న డొమైన్‌ల పనితీరును ముఖ్యమంత్రి తో పాటు ప్రతినిధి బృందం పరిశీలించింది. ఆయా రంగాలలో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో సంభాషించారు. తెలంగాణలో స్కిల్స్ డెవలప్‌మెంట్ పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి ముందుకొచ్చిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, సెంట్రల్ కాలేజీతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మధ్య కీలకమైన ఒప్పందం కుదిరినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి సంబంధించి ముఖ్యమంత్రి సమక్షంలో సింగపూర్ ఐటీఈ అధికారులు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వీఎల్ వీఎస్ఎస్ సుబ్బారావు గారు ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఐటీఈ సింగపూర్



అకడమిక్, అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్విందర్ సింగ్ గారు, ఐటీఈ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



లింగ నిర్ధారణ పరీక్షలు ఏ ఆసుపత్రిలోనైనా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో నిబంధనలకు విరుద్ధమైన అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నామని, చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. మనకు ఆరోగ్యం కంటే ఏది ఎక్కువ కాదని, తమతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని మహిళలకు సూచించారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు కీలకమని, ఈ సమయంలో తీసుకున్న పౌష్టికాహారంతో పుట్టిన చిన్నారుల్లో సరైన మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందని అన్నారు. గర్భిణీ విధిగా నాలుగు ఏఎన్సీ చెకప్ లు, ఐదు నెలలు దాటిన తర్వాత టిఫా స్కాన్ చేయించుకోవాలని అన్నారు. చెల్పూర్ సెక్టార్ పరిధిలో కొంత మంది చిన్నారులు పోషకాహార లోపంతో ఉన్నారని, వారి ఎత్తు, బరువు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఐసిడిఎస్ ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అంగన్ వాడి కేంద్రాల్లో అందించే ఆహారం ఇళ్లకు తీసుకెళ్లకుండా అక్కడే తినాలని లబ్ధిదారులను కోరారు. పిల్లలకు షుగర్ ఉన్న ప్రాసెస్డ్ ఫుడ్ పెట్టి వారిని బలహీనంగా మార్చవద్దని అన్నారు. శుక్రవారం సభకు మహిళలు వస్తే అన్ని విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకట రమణ, హుజురాబాద్ డిప్యూటీ డిఎం, హెచ్ఓ డాక్టర్ చందు, హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, వెంకట రమణ, తహశీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా వేములవాడ సమగ్ర అభివృద్ధికి కృషి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన విప్**

వేములవాడ, ప్రభాతవార్త.



రాజకీయాలకు అతీతంగా వేములవాడ నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై మున్సిపల్ చైర్మన్ రామ తీర్థపు మాధవితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓల్డ్ అర్బన్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం అభినందనీయమని అన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ నెల 21 నుంచి ప్రతీ గ్రామంలో, పట్టణంలో గ్రామ సభలు నిర్వహించిన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. 10 సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను ఈ నెల 26 నుంచి మంజూరు చేయబోతున్నామని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుందని, భూమి లేని నిరుపేదలకు 12వేల ఆర్థిక సహాయం, సమానాంతరంగా వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని, 47 కోట్లతో రోడ్డు వెడల్పు, 77 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ, 35 కోట్లతో అన్నదాన సత్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రామగుండంలోని తబితా సంరక్షణ కేంద్రం పిల్లలు వచ్చి కలిశారు. తబితా ఆశ్రమంలో చదువుతున్న 10 మంది విద్యార్థులను గుర్తించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వారికి భూపాలపల్లి జిల్లా కాటారం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించారు. ఇటీవల సంక్రాంతి సెలవులకు ఆశ్రమానికి వచ్చిన పిల్లలు జిల్లా కలెక్టర్‌ను కలిసి తాము బాగా చదువుకుంటున్నామని, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటామని తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మనకు జీవితంలో అనేక కష్టాలు, బాధలు వస్తాయని, వాటిని అధిగమించి ధైర్యంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ పిల్లలకు సూచించారు. గురుకులాల్లో సీట్ ఇప్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్‌కు, జిల్లాల బాలల పరిరక్షణ అధికారి కమలాకర్‌కు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా

హుజురాబాద్ టౌన్, పభాత వార్త:

కేవలం సాగు చేస్తున్న భూములనే రైతు భరోసా కింద నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో జరుగుతున్న రైతు భరోసా సర్వేను ఆమె పరిశీలించారు. వ్యవసాయేతర భూములు, ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు ఉంటే వాటిని మినహాయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది వెళ్లి స్వయంగా పరిశీలించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ కనకయ్య ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భీమ్ రెడ్డి, వలువురు అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 18,జనవరి 2025 16 పేజీలు


## తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా సింగపూర్ పర్యటన



16లో.. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

2లో..



## నక్సలైట్లుగా చెప్పబడుతున్న వారి వివరాలు

# ప్రకటించిన పోలీసులు

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

19 మంది మావోయిస్టుల మృతి

జనవరిలోనే 27 మంది మావోయిస్టులు మృతి

గత ఏడాది 270 మందికి పైగా మావోయిస్టులు పోలీసుల చేతిలో మృతి చెందారు.

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 19 మంది మావోయిస్టులు మృతి చెందారు. నిన్న ఉదయం 9 గంటలకు ప్రారంభం అయిన ఎన్‌కౌంటర్‌లో ముందుగా నలుగురు చనిపోగా.. ఆ తరువాత మృతుల సంఖ్య 12కు పెరిగింది. ఈ రోజు ఉదయం వరకు మొత్తంగా 19 మంది మావోయిస్టులు మృతి చెందారు. తెలంగాణ సరిహద్దు బీజాపూర్‌లోని మరూర్ బాకా, పూజారి కంకేర్ ప్రాంతంలో మావోయిస్టులకి, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 19 మంది నక్సలైట్ల మృతి చెందినట్లుగా భద్రత బలగాలు స్పష్టం చేశారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుండి ఎస్ఎల్ఆర్, బీజీసీ, ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో

# అంధకారం



2లో..




సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ సరఫరాను సెస్ అధికారులు నిలిపివేశారు. కోట్లాది రూపాయల విద్యుత్ బిల్లులు బకాయిలు ఉండడంతో అధికారులు మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ సరఫరా బంద్ చేశారు. బకాయిలు వెంటనే చెల్లించాలని సెస్ అధికారులు విద్యుత్‌ను శుక్రవారం నిలిపివేయడంతో చీకటిలోనే అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించడం కనిపించింది. పలువురు అధికారులు సెల్‌పోన్ వెలుతురులో విదులు నిర్వహించడం జరిగింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి.

బకాయిలు చెల్లించలేదని విద్యుత్ నిలిపివేత

సెల్‌ఫోన్ వెలుతురులో విధులు

4 కోట్ల 58 లక్షల రూపాయల బకాయిలు

2లో..



16లో..



## నిబంధనల ప్రకారం

# ఇసుక రవాణా జరగాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణ పై అధికారులతో జిల్లా స్థాయి..

## గ్రామాల్లో

# స్థానిక సమరం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపించడంతో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటుంది. ఇప్పటికే తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. పోలింగ్ బూతులను సిద్ధంగా ఉంచారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభానికి సిద్ధమైంది.. సర్పంచుల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తిస్థాయిలో చేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది. సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఏఏ గుర్తులు కేటాయించాలో...

గ్రామాలలో మొదలైన రాజకీయాలు

బ్యాలెట్ పత్రాల ముద్రణకు సిద్ధం

సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తుల నిర్ణయం

రిజర్వేషన్లపై కొరవడిన స్పష్టనామినేటెడ్ పదవుల భర్తీపై ఫోకస్

ఈనెల 26న ముగియనున్న మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం

వరుసగా స్థానిక ఎన్నికలు

# స్థానిక ఎన్నికల సందడి

మొదటి పేజి తరువాయి..

ఇప్పటికే నిర్ణయించారు. బ్యాలెట్ పత్రాలకు సంబంధించి రంగులను కూడా నిర్ణయించారు. ఫిబ్రవరి మాసంలో ఎన్నికలు జరుగుతాయని బలంగా వాయిస్ వినిపిస్తుంది. ప్రభుత్వం కూడా ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఉంది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. అదే సంవత్సరం ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీలు అన్ని ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. సంవత్సర కాలం నుండి గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. దీంతో తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వము కంకణం కట్టుకుంది. మండల ప్రజా పరిషత్ లకు 2024 జూలై మూడవ తేదీన, జిల్లా ప్రజా పరిషత్లకు అదే సంవత్సరం జూలై 4న పదవీ కాలము ముగిసింది. ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికలు కూడా గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరము నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. ప్రస్తుతము మండల, జిల్లా ప్రజా పరిషత్తులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీలకు ఈనెల 26న పదవీ కాలము ముగియనుంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు కూడా ఫిబ్రవరిలో పదవీకాలం ముగుస్తుంది. దీంతో వరుస ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పథకాలన్నీ అమలకు శ్రీకారం చుట్టి స్థానిక పోరుకు సిద్ధమయ్యేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుడుతుంది. స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే ప్రభుత్వము పథకాలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందని ప్రచారము ముమ్మరంగా జరుగుతుంది. ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే ప్రచారాన్ని చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు కూడా నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ నెలాఖరు నాటికి పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర ప్రభుత్వము ముందుకు సాగుతుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ప్రభుత్వము ఏర్పడిన నాటి నుండి నామినేటెడ్ పోస్టులపై ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు ఎదురుచూస్తున్నారు. మొదటినుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ శాసనసభ, లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు గెలుపుకు ఎంతగానో కృషి చేశారు. వారంతా నామినేటెడ్ పోస్టుల కోసం కొంతకాలంగా ఎదురుచూస్తున్న నేపద్యంలో ప్రభుత్వము వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సిద్ధంగా ఉన్నారు. పార్టీని నమ్ముకొని మొదటి నుంచి పని చేస్తున్న వారికి పదవులను కట్టబెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి సేవలను ఉపయోగించుకునేలా రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నిస్తుంది. పదవులను ఇస్తే మరింత ఉత్సాహంగా వారు స్థానిక ఎన్నికల్లో పనిచేస్తారు. అభ్యర్థుల గెలుపుకు సర్వశక్తులు ఒడ్డుతారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, దేవాలయ కమిటీలను మరికొన్ని చైర్మన్ పదవులను భర్తీ చేసిన సంగతి మిగిలినవి కూడా ఈ నెల ఆఖరు వరకు భర్తీ చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్కు ముందుగానే సూర్యాపేటలో రాహుల్ గాంధీతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేలా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు. పార్టీలో మరింత జోష్ నింపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఐదు మున్సిపాలిటీలు ఉండగా, సుమారు 380 గ్రామపంచాయతీలు ఉన్నాయి . రిజర్వేషన్లు మారుతాయని కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల విషయమై నేటికి స్పష్టత లేదు. సర్వత్ర చర్చనీయాంశమైంది. రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం కూడా మౌనంగానే ఉంది. కుల గణన కూడా దీంతో రిజర్వేషన్లు మారుతాయని చర్చ జరుగుతుంది. కులగనన్న ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. రిజర్వేషన్ల నిర్ణయం తర్వాతే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికలకు సంబంధించి తమ పరిధిలోని పనులు చక చక చేసుకుంటూ వెళ్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల మెట్పల్లి కోరుట్ల రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలము ఈనెల 26 తో ముగియనుంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే మున్సిపాలిటీల ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ఆశావాహులు పరుగులు పెడుతున్నారు. ఇప్పటినుంచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తులను ప్రకటించింది. బ్యాలెట్ పత్రాల ముద్రణ కు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు గులాబి రంగు వార్డు సభ్యుల అభ్యర్థులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు ఉంగరం కత్తెర ఫుట్బాల్ బ్యాట్ బ్యాట్స్మెన్ స్టంప్స్ లేడీస్ పర్స్ టీవీ రిమోట్ టూత్ పేస్టు పాన్ చక్క డబ్బా బెండకాయ కొబ్బరి చెట్టు వజ్రం నల్లబోర్డు బకెట్ డోర్ హ్యాండిల్ చేతి కర్ర మంచం బిస్కెట్ జల్లెడ పలక టేబుల్ బ్యాటరీ నైట్ బ్రష్ పడవ చైన్ చెప్పులు గాలి బుడగ గుర్తులు ఇచ్చేందుకు నిర్ణయించారు. వార్డు సభ్యులకు విద్యుత్ స్తంభం, షటిల్, బీరువా, స్టూల్, పొయ్యి, గ్యాస్ సిలిండర్, గౌన్, గరాట, కుండ, ఇల, డిష్ ఆంటీనా, మూకుడు, గాజు గ్లాసు, ఐస్ క్రీమ్, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీ స్టిక్, కర్ర బంతి, నైట్ బ్రై, బూస్ట్ డబ్బా గుర్తులు కేటాయిస్తూ నిర్ణయించారు. పరిస్థితులను గమనిస్తున్న వివిధ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో జరిగే అవకాశం ఉండటంతో స్థానిక పోరుపై దృష్టి సారించారు. ఇప్పటికే మండల నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను స్థానిక పోరుకు సిద్ధం చేస్తున్నారు. అధికార పార్టీ అభివృద్ధి పనులపై దృష్టి సారించింది. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక పోరులో విజయం సాధించాలని అధికార పార్టీ నాయకులు వ్యూహాత్మకంగా ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు.

## నక్సలైట్లుగా చెప్పబడుతున్న వారి వివరాలు ప్రకటించిన పోలీసులు

మొదటి పేజి తరువాయి..

ఎన్కౌంటర్లో పాల్గొనేందుకోసం బీజాపూర్, సుకమా, దంతేవాడ జిల్లా నుంచి కోబ్రా, డీఆర్జీ, సీఆర్పీఎఫ్ జవాన్లు దాదాపుగా వెయ్యి మంది వరకు తరలి వెళ్లినట్లుగా తెలుస్తుంది. మావోయిస్టులు సమావేశం అవుతున్న సమాచారం మేరకు ఈ భద్రత బలగాలు అక్కడికి వెళ్లి కాల్పులు జరిపారు. సమావేశం అనంతరం మావోయిస్టులు అడవిలోకి వెళుతుండగా.. వారి వెంటపడి చంపినట్లుగా తెలుస్తోంది. భారీగా తరలి వచ్చిన భద్రత బలగాలు మావోయిస్టులను ఎవరినీ వదిలిపెట్టకుండా వెంటపడినట్లు తెలుస్తోంది.

మృతి చెందిన వారిలో సోంబేడి/సోమిడిఏ సి ఎం డిప్యూటీ కమాండర్ , కిషోర్ , లాలూ , .సోనీ , మున్నా, హిదుమా ఇద్మా ఇర్మా, శాంతా (శ్వేత), గంగి , కోవాసిల్ , రత్న , కుశబ/కేశవ, అండాలు పార్టీ మెబర్ , ధ్వజ/రజిత , శాంతి, మైను సొంబు, రాములు/రామల్ మరి కొందరి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఒక్క జనవరిలోనే ఇప్పటివరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాగా భద్రత బలగాలు 9 మంది మందుపాతర పేలుడులో మృతి చెందారు. గత ఏడాది 270 మందికి పైగా మావోయిస్టులు పోలీసుల చేతిలో మృతి చెందారు. బీజాపూర్ జిల్లా కుట్రు వద్ద ఈ నెల 6న జరిగిన మందు పాతరలో 9 మంది జవానులు మృతి చెందారు. దీంతో అదే ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేతపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. వరుస ఎన్కౌంటర్లు బీజాపూర్ జిల్లాలోనే పోలీసులు చేపట్టారు.

## సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో అంధకారం

మొదటి పేజి తరువాయి..

ఇప్పటి వరకు సెస్ సంస్థకు మున్సిపల్ 4 కోట్ల 58 లక్షల 90 వేల 749 రూపాయలు బకాయిలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ నెలలో, ఈ ఏడాది జనవరిలో విద్యుత్ బకాయిలు చెల్లించాలని సెస్ అధికారులు నోటీసులు అందించిన మున్సిపల్ అధికారులు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఆ తరువాత మున్సిపల్ కమిషనర్ సెస్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ నిలిపివేసిన సంఘటన చర్చనీయంశంగా మారింది.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ అద్యక్షులు డా. కౌడగాని వెంకటేష్ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆర్ఎంపి, పిఎంపి భవన్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై సుంకె రవి శంకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ సుంకె రవిశంకర్ తను పదవిలో ఉండగా ప్రతి పనికి ఐదు నుంచి పది శాతం కమీషన్లు తీసుకున్నారని, ఎంపిటిసి, జడ్పిటిసి, మార్కెట్ కమిటీ వంటి పదవులను పైసలకు అమ్ముకున్నారని, అలాగే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని అవమాన పర్చేలా వాఖ్యలు చేస్తే బోయినిపల్లి మండలంలో తీరగనీయమని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి మాట్లాడుతూ.... సుంకె రవి శంకర్ తన పద్ధతి మార్చుకోవాలని, సత్యం అన్న ఎమ్మెల్యే పదవి చేపట్టిన ఒక్క సంవత్సరంలోనే బోయినిపల్లి మోడల్ స్కూల్ కి 25 లక్షలతో రోడ్డు నిర్మాణం కోసం సాంక్షన్ చేశారని, అలాగే ఒక్క పైసా కమీషన్ తీసుకోకుండా నియోజకవర్గంలోని అయిదు మార్కెట్ కమిటీలు ఒక్క పైసా తీసుకోకుండా ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడు ఏనుగుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇంతకు ముందు ప్రభుత్వంలో జరిగిన అవినీతి ఆరోపణలు, సుంకె రవిశంకర్ చేసిన అవినీతి ,కమీషన్ల విషయం ప్రజలకి అర్థం అయి మేడిపల్లి సత్యం ముప్పయి ఏడు వేల ఓట్ల మెజారిటీ తో గెలిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డా. కౌడగాని వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ వినోద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, రామంచ శేఖర్, యాస అనిల్, గడ్డి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ అబద్దాల కోరు

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ అబద్ధాల కోరని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరిట 420 హామీలు ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని సంపత్ రావు తీవ్రంగా దుయ్యబట్టాడు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక రకాల అమలు కానీ హామీలు ఇచ్చి వాటి అమలు బాధ్యత తనదేనని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు ఏ రకంగా గ్యారంటీ ఇస్తాడని సంపత్ రావు ప్రశ్నించాడు. మొన్న జరిగిన మహారాష్ట్ర, హరియణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చారని, కానీ అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టారని సంపత్ రావు గుర్తు చేశాడు. రేపు జరగబోయే ఎన్నికల్లో కూడా ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఢిల్లీలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని సంపత్ రావు జోస్యం చెప్పారు.

## కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ప్రశ్నిస్తుంటే గిట్టని కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసినట్లుగా తాము కూడా సిఎం దిష్టిబొమ్మను జంతువులపై పెట్టి ఊరేగింపు చేయవచ్చు కానీ అది సంస్కారం కాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు చేతనైతే ప్రజలకు మేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు హర్షద్, ఇర్ఫాన్, భరత్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

సిఎం రేవంత్ రెడ్డిని, మంత్రులను, ఎమ్మెల్యేలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శించడాన్ని నిరసిస్తూ శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ని, మంత్రులను దూషించడం మానుకోవాలని, తన నోటి దురుసుతో సంచనల కొరకు మీడియాలో కనబడాలని తాపత్రయం మానుకోవాలని అన్నారు. మరోసారి సిఎం, మంత్రుల జోలికి వస్తే ఊరుకోమని అన్నారు. హుజురాబాద్ లో ఆయనను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్, దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, కిరణ్ రెడ్డి, ప్రతాప నాగరాజు,ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఆలేటి సుశీల, యేముల పుష్పలత పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాల పాటించాలి

### జమ్మికుంట సిఐ వరంగంటి రవి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జమ్మికుంట సిఐ వరంగంటి రవి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జమ్మికుంట సిఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి రోడ్డు భద్రత ప్రోగ్రాం పెట్టి ప్రజల్లో మార్పు వచ్చేలా వారికి ట్రాఫిక్ రూల్స్ చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పేపర్లు, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఖచ్చితంగా ఉండాలని సూచించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్కు చెందిన అలువాల లక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, గుడిసె దేవరాజు, ప్రేమ్ చారి తదితరులున్నారు.

# పటిష్టమైన భద్రతా ప్రమాణాలను బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాలి

- ఎటిఎంల వద్ద సెక్యూరిటీ గార్డులు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- బ్యాంక్ అధికారులతో సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో
(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

బ్యాంక్ అధికారులు, సిబ్బంది పోలీసు అధికారులతో సమన్వయంతో పని చేస్తే నేరాలను నియంత్రించవచ్చని, పటిష్టమైన భద్రతా ప్రమాణాలను బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని సమావేశ మందిరంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఎసిపిలు, వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంక్ అధికారులతో బ్యాంకులు, ఎటిఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన బ్యాంక్, ఎటిఎం సంబంధించిన నేరాల గురించి, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో 109 బ్యాంకులు, 79 ఎటిఎం సెంటర్స్, మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకులు, 89 ఎటిఎం సెంటర్లను గుర్తించడం జరిగిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రత ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద ఖచ్చితంగా గార్డును నియమించాలని సిపి ఆదేశించారు. నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫొటోతోపాటు బ్యాంక్ వద్ద ఉంచాలని, కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత



జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకుల నుంచి బంగారం, డబ్బులు డ్రా చేసుకొని వెళ్లే వాళ్లను లక్ష్యంగా చేసుకొని వారిని అనుసరించి వారిని దోచుకుంటారని, బ్యాంక్ బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి సమయంలో కూడా సెక్యూరిటీ గార్డ్స్‌లను ఆకస్మికంగా వారి పని తీరును తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఎసిపిలు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సిసి ఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి అండ్ కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాం ప్రసాద్, ఆర్ఐ దామోదర్, బ్యాంక్ అధికారులు తదితరులున్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలి

- రోడ్డు ట్రాఫిక్ సైన్‌లపై అవగాహన కలిగి ఉండాలి
- ట్రాఫిక్ ఎసిపి జాడి నర్సింహులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణం చేసి గమ్య స్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని ట్రాఫిక్ ఎసిపి జాడి నర్సింహులు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల వ్యాన్ అసోసియేషన్ వారి కార్యాలయం ఆవరణలో ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ చిహ్నాంల, రోడ్డు సేఫ్టీపై అవగామన కల్పించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఎసిపి జాడి నర్సింహులు ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ గత సంవత్సరంలో నాలుగు లక్షల ప్రమాదాలు జరగగా, 1,79వేల పైచిలుకు మంది ప్రాణాలు కొల్పోవడం జరిగిందని అన్నారు. అందులో ఎక్కువ శాతం యువతే ఉంటుందని, చిన్న చిన్న తప్పిదాల వల్ల ప్రాణాలు కొల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ సైన్స్‌పై ప్రతీ ఒక్క వాహనదారుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మధు, ఎస్ఐ సహదేవ్ సింగ్ తదితరులున్నారు.

## బొగ్గు ఫింఛన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరుగుతున్న 183వ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ బోర్డు ఆఫ్ ట్రస్ట్ సమావేశానికి హాజరైన కోల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ విక్రమ్ దేవ్ దత్తాకి, బోర్డు ఆఫ్ ట్రస్ట్ సభ్యులు, ఎఐటియుసి జాతీయ అధ్యక్షులు రమేంద్ర కుమార్‌కు హెచ్ఎంఎస్ రాకేష్ కుమార్‌కు, సిఐటియు రామానందన్‌కు బొగ్గు ఫింఛన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవంధార్ వేణు మాధవ్ వినతి పత్రాన్ని అందజేశారు. కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం 1998 నుంచి ప్రారంభించినప్పటి నుంచి బొగ్గు కార్మికులకు రిటైర్డు అయిన రోజు నుంచి ఎంత మంజూరు చేయబడిందో అంతే చెల్లించడం వలన తక్కువ పెన్షన్‌తో జీవించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 మార్చి 8న ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం అందరికీ కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## పకడ్బందీగా నగరంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

పకడ్బందీగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర్ ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విఠల్ నగర్‌లో ప్రమాదకరంగా పగుళ్ళ చూపిన వంతెన పరిశీలించిన అదనపు కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌతమీనగర్‌లోని కాంపోస్ట్ యార్డ్, డ్రై రిసోర్సెస్ సెంటర్‌ను పరిశీలించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పారిశుద్ధ్య వాహన చోధకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్షేత్ర స్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా డంపింగ్ యార్డ్‌కు రవాణా చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన ఉపకరణాలు, దుస్తువులు, వగైరా వెంటనే అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట అసిస్టెంట్ కమిషనర్ రామలింగ, ఈఈ రామన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ రాథోడ్, పర్యావరణ ఇంజనీరింగ్ మధూకర్ తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా మండల మహోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఓసిపి 3 ఆవరణలో నూతనంగా నిర్మించిన దుర్గాదేవి అమ్మవారి ఆలయంఓల ఆలయ నిర్మాణం పనులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్ట మహోత్సవ పరిపూర్ణ ఫల సిద్ధి కొరకు అంగరంగ వైభవంగా మండల మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య వనజా దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. జగన్నాథ ఆచార్యులు మండల మహోత్సవ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఓసిపి 3 గనికి కేటాయించిన లక్ష్యాలను రక్షణతో అధిగమించి ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని జిఎం వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, ఓసిపి 3 గని మెనేజర్ పాండే, గని రక్షణాధికారి పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, ఫిట్ సెక్రటరీ ఇజ్జ రాజయ్య, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, గని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామ శివారు మానేరు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. మంథనికి చెందిన ఐలి నర్సయ్య ట్రాక్టర్ టిఎస్ 02 ఇక్యూ 2166 ద్వారా డ్రైవర్ ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పెద్ది భద్రాద్రి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పకడ్బందీగా నగరంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



పకడ్బందీగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర్ ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విఠల్ నగర్‌లో ప్రమాదకరంగా పగుళ్ళ చూపిన వంతెన పరిశీలించిన అదనపు కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌతమీనగర్‌లోని కాంపోస్ట్ యార్డ్, డ్రై రిసోర్సెస్ సెంటర్‌ను పరిశీలించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పారిశుద్ధ్య వాహన చోధకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్షేత్ర స్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా డంపింగ్ యార్డ్‌కు రవాణా చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన ఉపకరణాలు, దుస్తువులు, వగైరా వెంటనే అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట అసిస్టెంట్ కమిషనర్ రామలింగ, ఈఈ రామన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ రాథోడ్, పర్యావరణ ఇంజనీరింగ్ మధూకర్ తదితరులున్నారు.

### సిల్వర్ జూబ్లీ సర్వీస్ అవార్డు అందుకున్న రెస్క్యూ సిబ్బందికి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

25 సంవత్సరాలు సింగరేణి రెస్క్యూలో సర్వీసు పూర్తి చేసుకొని ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఇటీవల దన్‌బాద్‌లో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు అందుకున్న వారికి రామగుండం ఏరియాలోని ప్రధాన రెస్క్యూ స్టేషన్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా రెస్క్యూ జిఎం కారెం శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ బింగి మాధవ రావు, ఇన్‌స్ట్రక్టర్స్ భాస్కర్ రెడ్డి, నర్సింహమూర్తి హాజరై అవార్డు గ్రహీతలు చల్లా రవీందర్ రెడ్డి, బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహమ్మద్ ఖాసీం, కట్కూరి రవీందర్ రెడ్డిలకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం రెస్క్యూ మాట్లాడుతూ రెస్క్యూలో ఎన్నో కష్టాలకు ఓర్చుకొని 25 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేయడం సింగరేణికే గర్వకారణమని, ఇదేవిధంగా కొనసాగిస్తూ మరిన్ని సేవలు అందించి సింగరేణికి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జక్కుల కిషన్ రావు, వి.కళాధర్, మురళీకృష్ణ, అఖీఫుద్దీన్, సంజీవ్, శ్రావణ్, ఎస్‌కె నవాబ్, యాక్టివ్ రెస్క్యూ ట్రైన్ పర్సన్స్ పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో బీద ప్రజలకు వైద్య సేవలు అందించాలి

పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్

రామగిరి ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు తక్కువ ధరలో వైద్య సేవలు అందించాలి అని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ కోరారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కరీంనగర్ పట్టణానికి చెందిన డాక్టర్ కొమ్ము కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకే న్యూరో మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క క్యాలెండర్ ను శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో బీద ప్రజలు ఉన్నారని వారికి వైద్య సేవలు అందించి ఆదుకోవాలని అన్నారు. బీదవారికి సేవ చేయడం పుణ్య కార్యక్రమము అని అన్నారు. అలాగే కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ కొమ్ము కిరణ్ సైతం పేదవారికి సేవలు చేస్తున్నారని ఆయన గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఆయన పేద ప్రజల బాధ తెలుస్తుందని అందుకొరకే ఆయన పేదలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మాజీ ఎంపీటీసీలు, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, సేవ్వ శంకరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిలారం మల్లయ్య, మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్, జంగేపల్లి అజయ్, అన్నవేణ లక్ష్మీరాజం, ఆటో యూనియన్ అధ్యక్షుడు మట్ట నరసయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దాసరి రామస్వామి, అంబటి కనకయ్య, గుండారం గ్రామ కార్యదర్శి బచ్చల భాస్కర్, ఇనగంటి ప్రభాకర్ రావు, గుర్రాల చంద్రమౌళి, రాజమల్లు, కో లేటి రమేష్, పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య పట్టణ అధ్యక్షులుగా కటుకం గణేష్ నియామకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



చేనేత పద్మ సమైక్యత కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన కటుకం గణేష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండా రాం మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి రాంపల్లి బాలరాజు శుక్రవారం కటుకం గణేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంటం ఉదయ్ కుమార్ నేత, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి గజ్జెల్లి గణేష్, కోరుట్ల మండల అధ్యక్షులు గుండేటి సంతోష్ పాల్గొన్నారు.

## సింగరేణిలో భూసేకరణ పై యజమాన్యం దృష్టి

ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ

రామగిరి ప్రభాతవార్త: సింగరేణిలో పలు ఓపెన్ కాస్ట్ ల విస్తీర్ణకు భూసేకరణ చేయడంపై యాజమాన్యం దృష్టిసారించిందని శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ నుండి వచ్చిన ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ తెలిపారు. సెంటినరీ కాలనీ ఆర్జీ3, గోదావరిఖనిలోని ఆర్జీ1 జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు, డి.లలిత్ కుమార్ లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. భూ సేకరణ పై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ3 డివిజన్ ఓసీపీ1 లో 330 హెక్టార్ల అటవీ శాఖ భూమి, ఓసీపీ2లో 88 ఎకరాల పట్టా భూమి ,జీడికే5 వ ఓపెన్ కాస్ట్ లో 103 ఎకరాల భూమికి అవార్డు పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ఆర్.జీ1 సుందిల్లలో 265 ఎకరాల భూమి మైనింగ్ లీజ్ కింద ఉందని, కొందరు వ్యక్తులు వాటిలో పంటలు పండిస్తున్నారని, దీనిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మణుగూరు పీకే ఓపెన్ కాస్ట్ లో 928 హెక్టార్ల భూమి ఫేజ్1 కింద క్లియరెన్స్ వచ్చిందని, ఫేజ్2 కు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.మణుగూరు ఓపెన్ కాస్ట్ కు 58 ఎకరాల అటవీ శాఖ భూమి, 160 హెక్టార్ల పట్టా భూమి, జె.కె ఓపెన్ కాస్ట్ లో 152 నుండి హెక్టార్ల భూమి, గోలేటి ఓపెన్ కాస్ట్ కి 615 హెక్టార్ల భూమి, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కు 200 హెక్టార్ల భూమి, ఆర్.కే ఓసీపికి ఫేజ్2 లో 365 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం ఉందని తెలిపారు. ఇతర ఓపెన్ కాస్ట్ లకు భూమి అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా సీ అండ్ ఎండీ బలరాం, డైరెక్టర్(పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ కనేవెన.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ సురేష్, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్,జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల ఉన్నారు.

## అన్నదానం మహాదానం

వేములవాడ, ప్రభాతవార్త.

అన్ని దానాల కన్న అన్నదానం మహాదానమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ అదనపు భవనాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న భక్తుల నిమిత్తం అదనపు భవనం నిర్మించడం చాలా సంతోషకర విషయమని అన్నారు. శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ సహకరించిన దాతలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులుండాలని వేడుకున్నారు. హైందవ సంస్కృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. శివ దీక్ష నిత్యాన్నదాన ట్రస్ట్ కు దాతలు మరింత సహకరించాలని కోరారు.

## శివదీక్ష సత్రంకు కొమురవెల్లి అమూల్య విరాళం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణంలోని శివదీక్ష సత్రంలో శాశ్వత అన్నదానంకు కొమురవెల్లి మునిశ్వర్, పావని ల కుమార్తె అమూల్య చేతుల మీదుగా రూ. 11,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శివదీక్ష స్వాములు మాట్లాడుతూ.... అన్నదానానికి విరాళం అందజేసిందకు కొమురవెల్లి మునిశ్వర్, పావని దంపతులకు వారి కుమార్తె అమూల్య కు ధన్యవాదాలు తెలిపారు. వారి కుటుంబానికి రాజన్న ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ట్రస్ట్ నిర్వాహకులు మచ్చ కిషన్, చేపూరి రవీందర్, డాక్టర్ రాపెల్లి శ్రీధర్, గణేష్ ఆకాంక్షించారు.

## రాజన్న ఆలయంలో శివ దీక్షలు ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి ప్రారంభమైన శివ దీక్షలు 41 రోజుల పాటు కొనసాగుతాయి. శివ భక్తులకు ఆలయంలో మాలా ధారణ చేశారు. దాదాపు 300 బంది భక్తులు గురు స్వాముల ఆధ్వర్యంలో శివ దీక్షలు ప్రారంభించారు.

## అభివృద్ధి పనులకు రూ.35లక్షల నిధుల మంజూరు

### - కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు రూ. 35లక్షల నిధులు మంజూరు అయ్యాయని బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులు మంజూరు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి, కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు, డాక్టర్ చెన్నమనేని వికాస్ కు బిజెపి కొనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి జింక వెంకటి, కిసాన్ మోర్చ కోశాధికారి చర్లపల్లి వమాన్, బిజెపి ఉపాధ్యక్షులు మోతుకు మోహన్, బిజెపి నాయకులు బైరగొని సురేష్, బూత్ అధ్యక్షులు బోయిని నర్సయ్య, సీనియర్ నాయకులు జయంత్ రెడ్డి, చల్ల జితేందర్, శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కమల్ల శంకర్, అక్షయ్, భరత్, లడ్డూ తదితరులున్నారు.

# కోరుట్ల వార్త

## నూతన రేషన్ కార్డుల సర్వేకు ఆదేశాలు

కోరుట్ల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన రేషన్ కార్డుల సర్వేను నిర్వహించ వలసిందిగా ఆదేశాలు జారీచేసినట్లు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పట్టణములో అన్ని వార్డులలో నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల సర్వేను మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారూ పలు వార్డులలో పర్యవేక్షించారు. ప్రభుత్వ గురుకులలో 5 నుండి 9 వరకు ప్రవేశలకై ప్రభుత్వ వారు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థి, విద్యార్థినులు అందరూ వినియోగించు కోవాలని కోరారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు

కోరుట్ల, ప్రభాతవార్త :



అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముజబీత్ (ముజ్జు) తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు,రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు శుక్రవారం వార్డులో అర్హత గల లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరి కొరకై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముజబీత్ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం వినతులను స్వీకరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వచ్చిన వినుతుల్లో రేషన్ కార్డులు అవసరం ఉన్నవారి కోసం ఇంటింటా సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. వినతులు సమర్పించని వారికోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించేందుకు సమయం ఇస్తుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అర్హులందరికీ సంక్షేమ అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి అతిక్, లక్ష్మణ్ ఉన్నారు.

## ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

భీమారం/ మేడిపల్లి ప్రభాతవార్త:



మేడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు స్థానిక తహసిల్దార్ వసంత, ఎంపీఓ నీరజ, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ వినోద్ యాదవ్ చేతుల మీదుగా ఉమ్మడి ప్రెస్ క్లబ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రజలకు నాయకులకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రిక మిత్రులను అభినందిస్తూ మీ ద్వారా ప్రజలకు మరింత మాసారం అందవేయాలని సమాజానికి నాలుగో పిల్లగా నిలిచిన పత్రిక మిత్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి మార్గం మహేష్, ఉపా ధ్యక్షులు ఎండి రహీం, మరియు కార్యవర్గ సభ్యులు బక్కూరి నరేష్ , అందె అశోక్, పుప్పాల రాంరెడ్డి, ప్రభాకర్, చిరంజీవి మల్లేశం గౌడ్, రహీం, ప్రేమ్ కుమార్, అంజిరెడ్డి మరియు ఎద్దుల పురం దయాకర్ తదితరులు పాల్గొన్నారు